స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 164 * హైదరాబాదు 21—6—1963 శుక్రవారము * 6 పేజీలు 7 నయాపైసలు

నీగ్రో నాయకుని హత్యకునగర కార్పొరేషన్ సంతాపం

హైదరాబాద్, జూన్ 20: అమెరికన్ నీగ్రో నాయకుడు ఎడ్గార్ ఈవర్స్ హత్యపట్ల సంతాపాన్ని ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తూ నేడు హైద్రాబాద్ కార్పొరేషన్ ఒక తీర్మానం కావించింది. ఈ హత్య మానవ నాగరకతకే మచ్చతెచ్చిందని తీర్మానంలో పేర్కొనబడింది. సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి అధ్యక్షత వహించారు. మాజీ మేయర్ రోషనలీఖాన్ మృతికి కూడా దురదృష్టమని మరో తీర్మానం ఆమోదించబడింది. రోషనలీఖాన్ గుణగణాలను ప్రస్తుతిస్తూ 13 గురు కార్పొరేటర్లు ప్రసంగించారు. ఒలింపిక్ కోచ్ రహీం మృతికి చింతిస్తూకూడా తీర్మానించబడింది. అనంతరం కార్యక్రమం ఏమీ జరుపకుండా సమావేశం వాయిదా పడింది.

అమెరికా-రష్యాలమధ్య అవాంతర వార్తా ప్రసార సంబంధాల ఒప్పందం

జెనీవా, జూన్ 20: అత్యవసర క్లిష్ట పరిస్థితు లేర్పడినప్పుడు తగు చర్యలు తీసుకోడానికి అనువుగా అవాంతరస్థితి వార్తా ప్రసార సౌకర్యం ఉండగల వాషింగ్టన్ - మాస్కో ఒప్పందంపై నేడు అమెరికా-రష్యా ప్రతినిధులు సంతకాలుచేశారు మాస్కోలోవచ్చే వెలఅణ్వస్త్రనిషేధచర్చలు సాగనుండగా రేపటినుండి 17 రాజ్యాల జెనీవా సమావేశం వాయిదా పడ్డున్న స్థితిలో నేడీఒప్పందం జరిగింది. దీనిప్రకారం రెండుమార్గాల వైర్ సమాచార గ్రాఫ్ సర్క్యూట్ వాషింగ్టన్ నుండి మాస్కోకు వెళ్ళింది, ప్లస్ హోం కోపెన్ హేగన్, లండన్ లద్వారా ఏర్పడుతుంది. సాధ్యమైనంత త్వరలో నేరుగా వార్తాసౌకర్యాలకు కూడా ఉభయదేశాలూ అంగీకరించాయి.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాకై త్రిసభ్య సంఘం

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంచే ఏర్పాటు

కాశ్మీర్‌పై దాడిజరుపక పోవడానికి కారణం

రావల్పిండి, జూన్ 20

పాకిస్తాన్ కాశ్మీర్‌పై దాడి చేసే పక్షంలో రెండవ వైపు తూర్పు పాకిస్తాన్‌ను భారత దేశం ఆక్రమించుకోగలదని అందువల్ల కాశ్మీర్‌పై పాకిస్తాన్ దాడికి ఉపక్రమించలేదు తమకు లేదని పాక్ రక్షణశాఖ పార్లమెంటరీ కార్యదర్శి మహ్మద్ ఖాసిం మాలిక్ నిన్న పాకిస్తాన్ కేంద్ర శాసనసభలో తెలిపారు.

బడ్జెట్ అంచనాలపై జరుగు సాధారణచర్చలో పాల్గొంటూ మాలిక్ తూర్పు పాకిస్తాన్ భాగాల భారతదేశం కబళించకుండా ఉండటానికిగల కారణం భారత పశ్చిమప్రాంతాల పాకిస్తాన్ సైన్యాలు వశపరచుకొనగలవని గమనించడమే నని వివరించారు.

కారు ప్రమాదంలో డా॥ విశ్వకర్మ మృతి

సెయింట్ థామస్, జూన్ 20

ఇక్కడికి తూర్పున నాల్గు మైళ్ల దూరములో జరిగిన కారు ట్రక్కు ప్రమాదంలో క్వీన్స్ విశ్వవిద్యాలయ ఫార్మాకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ రాసుపతి విశ్వకర్మ చనిపోయారు. మరోఇద్దరు గాయపడినారు. డా॥ విశ్వకర్మ 1960 నుండి క్వీన్స్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. వీరు బిహార్ రాష్ట్రానికి చెందినవారు. మూత్రపిండాలు గర్భాశయ పరిశోధనలలో నిపుణులు. వీరిభార్య కాలిఫోర్నియాలోకలదు.

సంస్థాగత వ్యవహారాల తీర్మానం పరిశీలనకు కూడా మరోకమిటీ నియామకం

హైద్రాబాద్, జూన్ 20

ప్రదేశ్ కాంగ్రెసు సంస్థాగత ఎన్నికల నిమిత్తం జిల్లా రిటర్నింగ్ అధికారుల జాబితాను తయారు చేయడానికి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మాజీమంత్రి శ్రీ పి. రంగారెడ్డి సభ్యులుగా ఒక సంఘాన్ని నేడు ప్రదేశ్ కార్యవర్గం ఏర్పాటు చేసింది. సంస్థాగత వ్యవహారాలపై శ్రీ రాజారామేశ్వరరావు [ఎం.పి.] ప్రతిపాదించిన తీర్మానాన్ని పరిశీలించేందుకు శ్రీ బ్రహ్మయ్య, శ్రీతిరుమలరావు, డా॥చెన్నారెడ్డిసభ్యులుగా మరోసంఘాన్నికూడా కార్యవర్గం నియమించింది.

నేడు జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి మొత్తం 33గురు సభ్యులకు 31 మంది హాజరైనారు. శ్రీపి. పార్థసారథి, శ్రీ సుదర్శనం మాత్రం రాలేదు. 28 మంది ప్రత్యేకాహ్వానితుల్లో 22 మంది హాజరైనారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, తదితర మంత్రులంతా కూడా వచ్చారు.

కాంగ్రెసు నియమావళి ప్రకారం ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు జిల్లా రిటర్నింగు ఆఫీసర్ల నియమకాన్ని గురించి ఎప్పటికప్పుడు ప్రదేశ్ కార్యవర్గంతో సంప్రదించాలి. కాని ప్రదేశ్ కార్యవర్గ సమావేశాలు తరుచుగా ఏర్పాటుచేసే అవకాశం లేనందున ముగ్గురు సభ్యుల సంఘం ఏర్పాటు చేయబడినట్లు తెలుపబడుతున్నది. ప్రదేశ్ రిటర్నింగు అధికారి శ్రీ తులసీదాస్ జాధవ్ పై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ఒక సభ్యుడు పంపారనీ అది ఫైలులో ఉందనీ శ్రీ బ్రహ్మయ్య తర్వాత విలేఖరులకు తెలిపారు.

మరో సభ్యుడు ఇటీవలి తెలంగాణా పర్యటనలో కేంద్ర మంత్రి శ్రీ కొర్త రఘురామయ్య కావించిన ప్రసంగాల్ని గురించి ఒక నిరసన తీర్మానం పంపారనీ దానిపై ఎక్కువ పట్టుదల చూపవద్దని తాను ఆసభ్యుని కోరానని శ్రీ బ్రహ్మయ్య తెలియజేశారు.

ఒక పరిశీలకుని పంపాలని ప్రధాని శ్రీ నెహ్రూను కోరుతూ ఇంతకు క్రితమే ఒక తీర్మానం చేయబడినందున ఈ సారి అలాంటి తీర్మానమేమీ రాలేదని శ్రీ బ్రహ్మయ్య ప్రస్తావించారు.

రాష్ట్రంలోని రైతాంగం అధికోత్పత్తిని సాధించి ఈ అవాంతర పరిస్థితిలో దేశరక్షణకృషికి తోడ్పాటుగా నిలవాలంటూ ఒక అధికార తీర్మానాన్ని నేడు ప్రదేశ్ కార్యవర్గం పరిశీలించింది. ఈ తీర్మానం 23న జరిగే ప్రదేశ్ సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టబడుతుంది.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం

డా॥ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షులుగా ఎన్నిక

హైద్రాబాదు, జూన్ 20

నగరంలోని ప్రాచీన గ్రంథాలయ శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం సర్వసభ్య సమావేశం 14వతేదిని జరిగి యీదిగువ నూతన కార్యవర్గ ఎన్నికైంది.

డా॥ బూర్గుల రామకృష్ణరావు [అధ్యక్షులు], అప్పా సత్యనారాయణరావు, కొండపల్లి వాసుదేవరావు [ఉపాధ్యక్షులు], డా॥ బి. రామరాజు [కార్యదర్శి], ఎం. ఎన్. నరసింహారావు (సహాయ కార్యదర్శి), ఇ. శ్రీ మన్నారాయణమూర్తి (కోశాధికారి), ఆర్. ఎస్. శాస్త్రి (లైబ్రేరియన్), తాతాచారి, కోదాటి నారాయణరావు, పి. ఎస్. ఆర్. సి. పట్టు, లంక సూర్యనారాయణరావు, కలవకొలను వెంకట్రామయ్య, కె. ఎల్. నిస్సా, సి. హెచ్. వి. కృష్ణారావు, ఏ. కాశేశ్వరరావు (సభ్యులు.)

హిమాచల ప్రదేశ్ నాయకుడుగా డా॥ పార్మర్ ఎన్నిక

జులై 1న ప్రజాప్రభుత్వ నిర్మాణం

సిమ్లా, జూన్ 20

హిమాచల ప్రదేశ్ ప్రాంతీయ మండలి కాంగ్రెసుపార్టీ నాయకుడుగా నేడు ఏకగ్రీవంగా హిమాచల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వై. ఎస్. పార్మర్ ఎన్నికయినారు. జులై 1న ఇక్కడ హిమాచల ప్రదేశ్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకానుంది.

డా॥ పార్మర్ హిమాచల ప్రదేశ్ సి, తరగతి రాష్ట్రంగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు.

లావోస్ తాజాస్థితిపై మంతనాలు

న్యూఢిల్లీ, జూన్ 20

కెనడా హైకమీషనర్, పోలిష్ రాయబారి యీవేళ భారత కామన్వెల్తు కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియాను కలిశారు. లావోస్‌లో తాజా పరిస్థితినిగురించి వీరు చర్చించుకున్నారని తెలుస్తున్నది.

ఖర ప్రహరణానికి స్త్రీ మరణం

(గోలకొండపత్రిక విలేఖరి)

నల్లగొండ, జూన్ 20

చిట్యాల గ్రామములో ఒక స్త్రీకి గాడిద తగిలిన ఫలితముగా మరణించింది. కొన్నిగాడిదెలువస్తూ ఉండగాఆ స్త్రీ కూడాఅదేదారివెంట వెళ్ళుతుండగా ఒక గాడిద తగలగా ఆమె క్రింద పడిపోయింది. అక్కడికక్కడే ఆమె మరణించింది.

త్రిశూలి జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు

కేంద్ర ఇరిగేషన్ ఉపమంత్రి పరిశీలన

కాట్మండ్, జూన్ 20

భారతవిద్యుచ్ఛక్తి ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి ఒ.వి. అలగేశన్ ఇక్కడికి 45 మైళ్ళలోగల త్రిశూలి హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టును పరిశీలించినమీదట ఢిల్లీ వెళ్లారు.

రు. 9కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును భారత ప్రభుత్వం నిర్మిస్తున్నది. 1965జూన్ వరకు ఇదిపూర్తి కాగలదు. త్రిశూలి ప్రాజెక్టునుండి తొలిదశలో 9 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుతుంది. పూర్తి నిర్మాణం తర్వాత 18 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఇచ్చుట ఉత్పత్తి కాగలదు.

అంతర్జాతీయ కార్మికమహాసభ

జెనీవా, జూన్ 20

అంతర్జాతీయ కార్మిక మహాసభలో దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గము పాల్గొనడాన్ని ఆఫ్రికన్ దేశాల ప్రతినిధులు నిరాకరిస్తున్నందున క్లిష్టతపర్పడినదని కావున ఈ మహాసభను వాయిదా వేయాలని సోవియట్ యూనియన్ నేడు కోరింది.

యునెస్కో డిప్యూటీ డైరెక్టర్ జనరల్

డా॥మాల్కం ఎస్. ఆదిశేషయ్య నియామకం

ప్యారిస్, జూన్ 21

యునెస్కో డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌గా భారత ఆర్థిక శాస్త్రవేత్త డా॥ మాల్కం ఎస్. ఆదిశేషయ్యను నియమిస్తూ నేడు ప్రకటన వెల్వడింది.

శ్రీ ఆదిశేషయ్య యునెస్కో కార్యాలయంలో 1948 నుండి పని చేస్తున్నారు. 1954 నుండి ఆయన ఆసియా ఆఫ్రికాల విద్యా పథకాలకు సాంకేతిక సహాయతా కార్యక్రమాలకు సంబంధించిన అసిస్టెంట్ డైరెక్టరు జనరల్‌గా ఉన్నారు.

శ్రీ ఆదిశేషయ్య 1910లో మదరాసులో జన్మించారు. కలకత్తా మద్రాసు యూనివర్సిటీల్లో ఆర్థిక శాస్త్రాచార్యుడుగా పనిచేసి ఉన్నారు. జులై 1న ఆయన కొత్తపదవి స్వీకరిస్తారు.

రాజమండ్రి పేపర్ మిల్స్ విస్తరణకు 7 కోట్లధనం మంజూరీ

ఈడబ్బు సేకరణకై వివిధశాఖల పథకాలలో కోతకు ఆలోచనలు

హైద్రాబాద్, జూన్ 20

రాజమండ్రి పేపర్ మిల్స్ విస్తరణకు మంజూరు చేయబడిన నాల్గుకోట్ల పైచిలుకు మొత్తాన్ని వివిధ సామగ్రి ధరల పెరుగుదల దృష్ట్యా 7 కోట్లకు పెంచుతూ నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతాధికార సమావేశంలో నిర్ణయించబడింది.

ఈ సమావేశానికి ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, లఘు పరిశ్రమల మంత్రి డా॥ ఎ. ఎస్. లక్ష్మీనరసయ్య, చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్, పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావు తదితర ప్రధాన అధికారులు హాజరయ్యారు.

రాజమండ్రిలోనిఆంధ్రపేపరుమిల్స్ విస్తరణకిప్పుడు మంజూరు చేయదలచిన 7 కోట్లరూపాయలను మూడో ప్రణాళికాకాలంలోనే సమకూర్చాలని కూడా సమావేశంలో భావించబడింది. ఈ ధనం రాలట్టడంకోసం ప్రస్తుత ప్రణాళికలో ఏయే కార్యక్రమాల నుండి వ్యయాన్ని కోతకోయవచ్చునో పరిశీలించేందుకు వచ్చేవారంలో వివిధ శాఖాధిపతుల సమావేశం జరుగగలదని తెలుస్తున్నది.

రాజమండ్రి పేపరు మిల్స్ విస్తరణ పథకంక్రింద భవనాల నిర్మాణం సాగుతున్నది. హైదరాబాద్‌లోఉన్న కార్యాలయాలను రాజమండ్రికి తరలించాలని కూడా ప్రభుత్వం తలపెట్టింది. ఈవిస్తరణకై ఒకఫ్రెంచి సంస్థ నుండి యంత్రాలు వస్తున్నాయి. ఈ విస్తరణ పూర్తయితే రోజూ 10 టన్నుల కాగితం ఉత్పత్తిచేయగల ఈ పేపరుమిల్స్ రోజూ 60 టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేయగలుగుతుంది.

స్వర్ణకారుల పునరావాస పథకాలు

నిరుపాధికులైన స్వర్ణకారుల పునరావాసానికి సంబంధించిన 595 లక్షల రూపాయలవ్యయానికి మేరకుగల 21 పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి ఖర్చునంతా భరించే నిమిత్తం ఆ పథకాల్ని కేంద్రానికి పంపడానికి నిర్ణయించింది.

క్షయవ్యాధినిర్మూలన పథకం

(గోలకొండ పత్రిక విలేఖరి)

బందరు, జూన్ 20

క్షయ వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల 50 లక్షలతో ఒక పథకాన్ని రూపొందించిఆంధ్రదేశంలో అమలు పరుస్తున్నది. రాష్ట్రములో ఈ పథకం అమలుకు విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, వరంగల్, హైద్రాబాద్ ప్రాంతాలను కేంద్రాలుగానిర్ణయించారు.

3 రోజుల వయస్సుగల పసిపాపలకు ఈ ఇంజక్షన్ యివ్వడంద్వారా పాపల భావి జీవితంలో ఈ వ్యాధి నిరోధింపబడుతుంది. ఈ పథకాన్ని బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో అమలు జరిపే నిమిత్తం ఈ శాఖకు సంబంధించిన శ్రీ బుర్రా కృష్ణమూర్తి పసిపాపలకు సూది మందు యిచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను ప్రతి రోజూ బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ (కుమారి) కంచి జయలక్ష్మి నిర్వహిస్తారు.

కోస్తా ప్రాంతంలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వము శ్రద్ధవహించాలని అభ్యర్థన

కాకినాడ, జూన్ 20

ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతాలలో సముద్రములో చేపలు పట్టే పరిశ్రమను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ఇతోధికంగా కృషి చేయాలని ఈమధ్య కాకినాడలో జరిగిన 20 వ ఆంధ్ర ప్రదేశ్ సహకార మహాసభ కోరింది. శ్రీ హరికోటనుండిమచిలీపట్టణంవరకు కోస్తాప్రాంతములో ఈపరిశ్రమ అభివృద్ధికి శ్రద్ధవహించాలనిగూడా ఈసభ సూచించింది.

ఇంకా ఈ సభ, జిల్లా పరిషత్తులు పంచాయత్ సమితులు, మున్సిపల్ కౌన్సిళ్ళు, పట్టిక్కు వర్క్సుశాఖకార్మిక కంట్రాక్టు సహకార సంస్థలకు పోటీ స్వామిత్వాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించవలెనని మరో తీర్మానంలో కోరింది.

రాష్ట్రప్రభుత్వం చేసేతపరిశ్రమకై మూడవప్రణాళికాలానికిరు.54-540 లక్షల కేటాయించగా మొదటి సంవత్సరం రు. 69.38 లక్షలు రెండవ సంవత్సరం రు. 55.38 లక్షలు ఖర్చు పెట్టబడినవనిఈసంవత్సరంరు.45లక్షలు ప్రత్యేకింపబడినవని ఈ అన్ని మొత్తాలు పోగా ఈప్రణాళికయొక్క మిగతా రెండేళ్ళలో రు. 370.24 లక్షలు ఖర్చుచేయబడవలసిఉన్నదని ఈ సభ మరో తీర్మానం ద్వారా సూచించినది. ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారు మద్రాస్ తదితర రాష్ట్రాలు ఈ పరిశ్రమకై ఎక్కువ మొత్తాల ప్రత్యేకించి ఖర్చు చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన మొత్తాన్నే ఖర్చు చేయకపోవడం దురదృష్టకరమైన విషయమని గూడ ఈ సభ అభిప్రాయపడింది.

చీరెలు ధోవతులు కేవలం చేనేత పరిశ్రమకు ప్రత్యేకించాలని భారత ప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం కోరవలెనని గూడా సూచించింది.

జంటనగరాలకు చక్కెర సరఫరా

సంతృప్తికరంగా ఉన్నదని కలక్టర్ వివరణ

హైద్రాబాదు, జూన్ 20

జంటనగరాల ప్రజల అవసరాలకు సరిపోవునంత పంచదార కలదని చక్కెర సరఫరా విషయమై నగర ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని హైద్రాబాదు జిల్లా కలెక్టరు పి.వి. రత్నం నిన్న తెలిపారు.

జంట నగరాలకు నెలకు 16500 బస్తాల పంచదార 33 హోల్ సేల్ డీలర్ల ద్వారా సరఫరా చేయబడుతున్నది. ఈ చక్కెర 1500 చిల్లర షాపులద్వారా ప్రజలకు అందించబడుతున్నది.

ఒకొక్కరికి సాధారణముగా 2 కిలోల చక్కెర ఇవ్వాలని ఆదేశం కలదు.

మద్రాసు రాష్ట్రంలో వారం రోజులువిద్యుచ్ఛక్తిసప్లయిబంద్

భారీపారిశ్రామిక వ్యవస్థలకు అనుపర్తింపజేస్తూ ప్రభుత్వ ప్రకటన

మద్రాస్, జూన్ 20

నేటి అర్ధరాత్రి నుండి వారందినాలపాటు మద్రాసు రాష్ట్రంలోని అన్ని హైటెన్షన్ పారిశ్రామిక వ్యవస్థలకూ విద్యుచ్ఛక్తి సప్లయిని నిలిపి వేస్తున్నట్లు మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ ప్రకటన ప్రకారం వారందినాల పాటు విద్యుచ్ఛక్తి సప్లయి ఉండదు కాబట్టి మధురలోని 12 బట్టల మిల్లులూ పని నిలిపివేయడానికి నిర్ణయించాయి. ఈ మిల్లుల్లో మొత్తం 17 వేల మందికిపైగా పనిచేస్తున్నారు.

మద్రాసు రాష్ట్రంలోని హైడల్ రిజర్వాయర్లలో నీరు తక్కువగా ఉన్నందున విద్యుదుత్పాదన పరిస్థితి దిగనాశిల్లుతున్న కారణముగా మద్రాసు ప్రభుత్వం విద్యుచ్ఛక్తి సప్లయిని భారీ పరిశ్రమలకు నిలిపివేస్తున్నట్లు వివరించబడింది, మద్రాసు థర్మల్ పరియాలో ఉన్న పరిశ్రమలకు, నిరంతరం పనిచేసే పరిశ్రమలకు, మద్రాసు గ్రిడ్ నుండిగాని రాష్ట్రంలోని లైట్ సెన్సిల్ ద్వారాగాని విద్యుత్తు పొందే వారికిగాని ఈ విద్యుచ్ఛక్తి నిలిపివేత వర్తించదు. రైల్వేలు, ఆసుపత్రులు, రక్షణ సర్వీసు సంస్థలు, పత్రికలు, ఉప్పు పంచాదార కర్మాగారాలకు కూడా విద్యుచ్ఛక్తి నిలుపుదల ఉండదు.

కాంగ్రెసులో జార్ఖండ్ పార్టీ లీనం

ఉభయ పార్టీల అధ్యక్షుల అంగీకార ప్రకటన

రాంచి, జూన్ 20

జార్ఖండ్ పార్టీ, కాంగ్రెసు పార్టీలో లీనమయ్యే ప్రతిపాదనపై అంగీకార ప్రకటన నేడు ఉభయ పార్టీల అధ్యక్షులు శ్రీజైపాల్ సింగ్ శ్రీ సజీవయ్యల సంతకాలతో వెలువడింది.

ఈ లీనీకరణవల్ల బిహార్ శాసన సభలోను, పార్లమెంటులోను గల జార్ఖండ్ పార్టీ వారు కాంగ్రెసు సభ్యులుగా పరిగణించబడుతారు,

చిన్నతరహా చక్కెర ప్లాంటుల అవశ్యకత

నీరానుండి చక్కెర తయారుచేస్తే ఎగుమతి అవకాశాలున్నాయని శ్రీ ఎం. ఆర్. అప్పారావు

తాడేపల్లిగూడెం, జూన్ 20

నీరా నుండి తయారైన చక్కెర అంటే అమెరికన్‌లకు ఆసక్తి ఉందనీ వారు నీరా చక్కెరను కొంటారనీ రాష్ట్రమద్యనిషేధవ్యవహారాలమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నిడదవోలులో తెలియజేశారు.

ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ టి. ఎస్. సి గ్ నిడదవోలులో రోజుకు టన్నుచక్కెర ఉత్పత్తి చేయగల తాటి బెల్లం పైలట్ ప్లాంటుకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ ప్లాంటు లక్షన్నర ఖర్చుతో ఏర్పాటైంది. ఈప్లాంటువల్ల 200 మంది కల్లుగీత పారిశ్రామికులకు జీవనోపాధి లభిస్తుంది.

ఈ సందర్భంగా జరిగినసభకు అధ్యక్షత వహిస్తూ రాష్ట్రమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు విదేశీమారకద్రవ్యపు ఇబ్బంది దృష్ట్యా భారీ చక్కెర ఫ్యాక్టరీలకన్న చిన్నతరహా చక్కెర ప్లాంట్లు ముఖ్యమన్నారు.

మహారాష్ట్రలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

సమితి శిశు సంక్షేమ సంస్థ తోడ్పాటు

బొంబాయి, జూన్ 20

గర్భిణీస్త్రీలకు పిల్లలకు ఉచితంగా చేపలసరఫరాచేసే పక్షంలో చాందా జిల్లా బ్రహ్మపురి జిల్లాకులో చేపల పరిశ్రమ అభివృద్ధికియి మహారాష్ట్ర ప్రభుత్వానికి సమితి శిశు సంక్షేమ సంస్థ తోడ్పడుతున్నది. సమితి శిశు సంక్షేమ నిధివారు ఈ చేపలపరిశ్రమకు గాను యంత్రసామగ్రిని ఇతర పరికరాలను ఉచితంగా సరఫరా చేస్తారు.

మహారాష్ట్ర మత్స్యపరిశ్రమ సలహాబోర్డు మూడవ సమావేశంలో సివిల్ సప్లయిస్ మంత్రి హాజీ మీర్ లాయార్‌ఖాన్ ఈసమాచారాన్ని తెలిపారు. గత సంవత్సరం మత్స్యపరిశ్రమ అభివృద్ధికయి రు. 18 లక్షలు ఖర్చుచేయబడింది. ఈ సంవత్సరము రు.23లక్షలు ఖర్చుచేయబడుతున్నది

పంచాయతీ వ్యవస్థ క్రింద గ్రామసభల ఏర్పాటు

పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ ఎస్. కె. డే వెల్లడి

అహ్మదాబాద్, జూన్ 20

దేశవ్యాప్తంగా ఏర్పరచబడుతున్న పంచాయత్ వ్యవస్థలో "గ్రామ సభల"కు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చివాని కార్యకలాపాల పెంపొందించదలుస్తున్నటుల కేంద్ర సహకార సమాజాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డే తెలిపారు.

గ్రామసభలే ద్వారా తమగ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామీణ యువకులు పూనుకోవాలని గ్రామ సభల పథకాన్ని ప్రభుత్వం ఈ ఉద్దేశ్యంతోనే తయారుచేస్తున్నదని శ్రీ డే అన్నారు.

గతరాత్రి హైరాబాద్ లాస్కీ ఉపన్యాస పరంపరకు ప్రారంభోత్సవం చేస్తూ పై సమాచారాన్ని తెలిపారు.

రాష్ట్రప్రభుత్వాల పంచాయత్ మంత్రుల వార్షిక సమావేశంలో ఈ స్కీము చర్చింపబడుతుందని గూడా తెలిపారు. పది రాష్ట్రాలలో పంచాయత్‌రాజ్ ఏర్పరచబడినదిగూడా. ఈ సంవత్సరం ఆగస్టు15నుండిబిహారునందు పంచాయత్ రాజ్ ఏర్పరచబడుతుంది. మధ్యప్రదేశ్‌లో వచ్చే సంవత్సరము పంచాయత్‌రాజ్ ఏర్పాటు చేయబడుతుంది. పశ్చిమ బెంగాల్, కేరళలలో పంచాయత్ పాలనకై శాసనాలు తయారు చేయబడుతున్నాయి. వివిధ స్థాయిలలో పంచాయత్‌లు ఏర్పరచడము వల్ల పంచాయతీ వ్యవస్థ ఏర్పాటు పూర్తి అవుతుందని తలచరాదని పంచాయత్‌లు సహకార సంఘాలు గ్రామీణ వాలంటీర్ దళాలు యువజన మహిళా సంస్థలు బాగా పనిచేసినచో అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా అమలు జరుగుతాయని శ్రీ డే వివరించారు.

వ్యవసాయ రంగానికి సహకార సంస్థలు బాగానే దోహదమిస్తున్నాయని ఇప్పటి వరకు గ్రామీణ వాలంటీర్ దళాలలో 90 లక్షల వాలంటీర్లు చేర్చుకోబడినారని వీరు అన్నారు.

భారతదేశానికి సూపర్ సానిక్ విమానాలు

పాశ్చాత్యరాజ్యాల ప్రతిపాదన తమకు తెలియదని యు.ఎస్. వర్గాల వివరణ

వాషింగ్‌టన్, జూన్ 20

చైనాదాడులనుండి రక్షణకు భారతదేశపైనికశక్తిని పెంపొందించు పథకములో భాగముగా పాశ్చాత్య దేశాలు సూపర్‌సానిక్ విమానాలను ఇస్తాయని అన్నదీ లేనిదీ తమకు తెలియదని ఇక్కడయు.ఎస్. అధికార వర్గాలు తెలిపాయి.పత్రికలలో వెలువడిన ఇట్టి వార్తలగూర్చి అడుగగా యు.ఎస్., బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాదేశాలు నాల్గునుండి ఆరుసూపర్ సానిక్ ఇవ్వనున్న విషయం కూడా ఎరుగమన్నారు.

వద్దు వద్దు!

ఎనిమిదేళ్ళుగా ఒకే క్లాసులో, ఒకే రూములో ఉంటున్నాను. కొత్తగా వచ్చిన హరి (హరనాథ్) చదువో చదువో అంటాడు. పక్కింటి పాపారావుగారి మేనగోడల్తో గాలిపటాల ద్వారా ప్రేమలేఖలు జరుపుతుంటే—పట్టుబడబోయి-హరినడ్డు వేశాను. వాడిని ట్యూటర్‌గా పెట్టి నా ప్రేమ కలాపానికి విజయం చేకూర్చుకుంటున్నాను, మధ్యలో మా బాబాయి (రమణారెడ్డి) నన్ను తీసుకెళ్ళి హరి తండ్రికే దత్తత యిస్తానంటాడేమిటి? వద్దు బాబోయ్ మిత్రద్రోహం వద్దు!

"అనురాగం" లో

—చలంపాత్ర.

(5వ పేజీ కూడా చూడండి)

సర్వమత సమన్వయ మూర్తి స్వామి వివేకానందుడు

అలియాబాదు సభలో జోహార్లు

హైదరాబాదు, జూన్ 20

స్వామి వివేకానంద శతజయంత్యుత్సవాల పురస్కరముగా అలియాబాదులోని నీలకంఠేశ్వరాలయ ప్రాంగణంలో జూన్ 17న జరిగినసభలో శ్రీ నేపాల్ ద్రవుకి గోస్వామి అధ్యక్షోపన్యాసమిస్తూ, వివేకానందుడు భారత భాగ్యోదయ భాస్కరుడని, అతని అవతరణతో భారతదేశమున ఒక నూతన శకమారంభమైనదని పేర్కొన్నారు. భారతీయ తత్వశాస్త్రాన్ని ఆధునిక పరిభాషలోనికి మార్చి విదేశీయులకు వివరించిన మొదటివ్యక్తి వివేకానందుడని ఆయన అన్నారు.

సర్వమత మహాసభలో హిందూమత విశిష్టతను, నూతనత్వమును, ఉన్నతిని, ప్రాధాన్యమును మహాసభలోని మేధావులెల్లరకు కనబరచి పాశ్చాత్యులచే బ్రహ్మరథము పట్టించుకొన్న వివేకానందుని తీర్చిదిద్దిన శ్రీ రామకృష్ణ పరమహంస అద్వితీయ శిల్పిఅని, ఇట్టిలోకోత్తరుని గన్న భారతాంబ ధన్యజననిని! అని డా॥ దివాకర్ల వెంకటావధాని తమ ప్రారంభోపన్యాసములో అభివర్ణించారు.

న్యూఢిల్లీ సంస్కృత కళాశాల ఆస్థాన ప్రధాన న్యాయకులు శ్రీలక్ష్మణమూర్తి మాట్లాడుతూ, దేశభక్తుడు, మహర్షి అయిన వివేకానందుడు హైందవ మతమును తూలనాడు పాశ్చాత్య పాదరీలకు, మతప్రచారకులకు ఎలా సమాధానాలిచ్చినది సోదాహరణంగా వివరిస్తూ, మానవదైన్యానికి కృంగి, మానవ ప్రేమతో ఉప్పొంగి, ఉద్బోధించిన స్వామి వివేకానందుని ఉపదేశాలు నేటి క్లిష్ట పరిస్థితిలో ఉన్నతి జాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు.

నిఖిల మానవాళికి వివేకాన్ని బోధించిన వివేకానందుని జీవితఘట్టాలను అడ్వకేట్ గురునాథ్ ప్రసాద్ సశ్రద్ధనావిపులముగా వివరించారు. అనంతరం కార్యదర్శి శ్రీ వి పుల్లారెడ్డి కృతజ్ఞతాభివందనములతో కార్యక్రమము విజయవంతముగా ముగిసినది.

విద్యా పరిశోధనా కార్యకర్తల సమావేశం ముగింపు

న్యూఢిల్లీ, జూన్ 20

విద్యావిషయక పరిశోధనా కార్యకర్తలసమావేశం మొన్న సాయంత్రంతో ముగిసింది. ఈసమావేశం కేంద్రవిద్యా సంస్థ భవనంలో మూడురోజులపాటు జరిగింది. అధ్యాపక శిక్షణ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విశ్వవిద్యాలయాలలో విద్యాశాఖల అధిపతులు, వివిధరాష్ట్రాలలోని విద్యాపరిశోధనా సంస్థల డైరెక్టర్లు సుమారు 200మంది ఈ సమావేశానికి హాజరైనారు. సెకండరీ విద్యా విస్తరణ కార్యక్రమాల డైరెక్టరు ప్రొఫెసర్ టి.కె.యస్. మీనన్ అధ్యక్షతన ఈగోష్ఠి నిర్వహించబడింది.

వివిధసంస్థలు నిర్వహిస్తున్న విద్యాపరిశోధన కార్యక్రమాలపై చర్చజరిగింది. ఆ కార్యక్రమాలకు జాతీయ విద్యాపరిశోధన సంస్థ గాంట్లు మంజూరుచేస్తున్నది. పాఠశాలా విద్య, కరిక్యులమ్, పరీక్షలకు సంబంధించిన సంస్కరణలు, మొదలైనవి కూడా చర్చకు వచ్చాయి.

పరిశోధనాఫలితాలు నిరుత్సాహకరముగాఉన్నకారణాల పరిశీలనకు గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ యం. వర్మ కొనసాగిస్తున్న పరిశీలనలు పూర్తయిన తర్వాత తగు సూచనలు చేయబడతాయి. తర్వాత ఆ పరిశీలన జాతీయ స్థాయిలో జరుగుతుంది.

జోర్డాన్-ఇండియాల మధ్య వాణిజ్యం

న్యూఢిల్లీ, జూన్ 20

ప్రస్తుతం భారతదేశంలోగల జోర్డాన్ వాణిజ్య ప్రతినిధివర్గం వాణిజ్య పరిశ్రమల మంత్రి సంగ కార్యదర్శి యస్. రంగనాథన్ మరియు ఈ మంత్రాంగం ఇతర అధికారుల నిన్న కలసింది.

ఈ సమావేశంలో ఇండియా, జోర్డాన్‌లమధ్య వాణిజ్యాన్ని పెంపొందించుటకుగల అవకాశాలు చర్చింపబడినవి. రెండు దేశాలమధ్య కుదుర్చుకోవలసిన వాణిజ్య ఒప్పందం వివరాలు నిశితపరచబడినవి.

జమ్మూ-కాశ్మీర్ విశ్వవిద్యాలయం

శ్రీనగర్, జూన్ 20

జమ్మూ-కాశ్మీర్ విశ్వవిద్యాలయ ప్రస్తుత ఉపాధ్యాయులు సర్దార్ యస్.యమ్. పబ్బర్ ఈ ఉద్యోగంనుండి రైటాయిలదలిచినందున ఛాన్సలర్ చార్టర్ కరణ్‌సింగ్ పోర్టు పై తాత్కాలికంగా కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవిని స్వీకరించారు. త్వరలో నూతన ఉపాధ్యక్షుని నియామకం జరుగుతుంది.

శోభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ అమావాస్య
సా 5-16 మృగశిర సా 6-17
రా వ 2-6 మొ: 3-35 వరకు
(శాలివాహన శకము: 31-3-1885)
21-6-1963 శుక్ర వారము

"ప్రకృతి దసయిచ్చు
డార్థకముగ సత్త్వారి
గుణవితానము నానా
వికృతులఁ బొందింప
నసంఖ్యకవిధమై కరఁగు
చుందునదిమను జేంద్రా."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

21 జూన్ 1963

శుక్ర వారము

నగరాభివృద్ధికి బృహత్ప్రణాళిక

—(o)—

పచ్చీసబది సంవత్సరాల కాలములో అనగా యిరువది ఒకటవ శతాబ్దము ప్రారంభమైన పది పదకొండు సంవత్సరాలలో హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల జనసంఖ్య యేబది లక్షలవరకు పెరుగగలదని అంచనావేయబడుచున్నది; నగర ప్రణాళికాశాఖ (టౌన్ ప్లానింగు) అధికారులు హైద్రాబాదు నగరాభివృద్ధికి తాము రూపొందించిన బృహత్ప్రణాళికను పురపాలకసంఘపు స్థాయీసంఘము వారికి వివరించుచు యీ విషయాన్ని వెల్లడించినారు. నగర ప్రణాళికాశాఖ హైద్రాబాదు నగరాభివృద్ధికొరకు రూపొందించిన బృహత్ప్రణాళికను పురపాలకసంఘపు స్థాయీసంఘము పరిశీలించినట్లు పత్రికలలోవార్త ప్రకటితమైనది. రానున్న యేబది సంవత్సరాలకాలమునందు జంటనగరాల జనసంఖ్యలో కలుగనున్న మార్పులను దృష్టియందుంచుకొని యీ బృహత్ప్రణాళికను తయారుచేసినట్లుతెలియుచున్నది. నగర ప్రణాళికా శాఖ అధికారులు వెల్లడించినట్లు యీ బృహత్ప్రణాళిక ఒక నాటితో పూర్తి అయ్యేది కాదు; యిది రానున్న యేబది సంవత్సరాల పొడవునా అమలుజరుగగలదు. పురపాలక సంఘువారి పరిశీలనలోనున్న యీ బృహత్ప్రణాళిక వివరాలు యేమిటో మనకు తెలియవు. కాని మొత్తముమీద హైద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాల అభివృద్ధికి ఒక బృహత్ప్రణాళిక అమలు జరుగడము యెంతో ఆవశ్యకమని చెప్పవచ్చును.

బృహత్ప్రణాళికను రూపొందించుటలోను, అమలుచేయుటలోను చాల సాధక బాధకాలు ఉండకతప్పవు. ప్రణాళికను అమలుచేయడానికి కొన్ని శాసనాలు అవసరము కాగలవు; తగిన శాసనాలు ఉన్నప్పుడే బృహత్ప్రణాళిక సమర్థవంతముగా, క్రమబద్ధముగా, పటిష్టముగా అమలు చేయబడగలదు. శాసనాల ద్వారా పురపాలక సంఘానికి, నగర ప్రణాళికా శాఖకు తగినబలాన్ని చేకూర్చడానికి రాష్ట్రప్రభుత్వము సానుభూతి పూర్వకమైన ముందుకు కదలవలసి యుండును. శాసనాలతో పాటు అంతరంగిక పథకాలు కూడా అమలు చేయడానికి ధన సహాయము. పురపాలకసంఘము స్వయముగా తన నిధులనుండి బృహత్ప్రణాళికకు కావలసిన డబ్బును చేకూర్చుట కాని పని. ఇందు పరిరాష్ట్ర ప్రభుత్వము ఉదారముగా సహాయపడవలసి యుండును; కేంద్ర ప్రభుత్వము నుండి గూడ యిందునిమిత్తము సహకారము సంపాదించడానికి అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుతము పురపాలక సంఘము వారి పరిశీలనలోనున్న బృహత్ప్రణాళిక కాగితాలమీదనే కరిగిపోదని గట్టిగా విశ్వసించుచున్నాము ఈ ప్రణాళికకు కార్యరూపము యివ్వడానికి కదలి పనిచేసినచో ఆర్థికసహాయము కొరతఉండదని మా అభిప్రాయము.

బొంబాయివంటి నగరాలు పెరుగడమే కష్టము; కలకత్తా వంటిచోట్ల అనుబంధ నగరాలను నిర్మించవలసి వచ్చుచున్నది. హైదరాబాదు నగర విస్తరణకు సహజమైనటువంటి అడ్డంకులు యేమియును లేవు. అందుచేత ఒక బృహత్ప్రణాళిక ద్వారా హైద్రాబాదును యెంతోవిశాలమైన, అందమైన నగరముగా అభివృద్ధిపరచవచ్చును. ప్రణాళిక అన్నదిలేకుండా, అడ్డదిడ్డముగా, అక్రమముగా, వక్రముగా విస్తరించే నగరము అనేకసమస్యలకు ఆలవాలము కాగలదు; మురికి పేటలు, ఇరుకుసందులు, అనారోగ్యకరమైన వాతావరణము, అవినీతి, అసాంఘిక శక్తులు మొదలైన అనర్థాలు ఒక ప్రణాళిక పరిష్కారము విస్తరించని నగరములో అతిగా ఉత్పన్నము కాగలవు. ప్రతియొక వాడకు ఒక పాఠశాల, ఒకమార్కెట్, ఆటల కొరకు మైదానము, గ్రంథాలయము మొదలైన సదుపాయాలు అమరగల విధముగా ప్రస్తుత బృహత్ప్రణాళిక రూపొందించబడినట్లు తెలియుచున్నది; పరిశ్రమల కొరకు ప్రత్యేక స్థలాలు కేటాయించబడినవి. పెరుగుచున్న జనసంఖ్యకు తగినటుల నగరాన్ని రూపుదిద్దడానికి వసతి తదితర ఆధునిక సౌకర్యాలను సక్రమముగా కల్పించడానికి బృహత్ప్రణాళికను అమలుచేయడము అత్యంతావశ్యకమని మరొకమారు నొక్కి చెప్పుచున్నాము.

బంగారు నాణెములు: వస్తువులు

అమ్మకానికై కేంద్ర ప్రభుత్వ నిబంధనలు

న్యూఢిల్లీ, జూన్ 20

నగల రూపంలో లేనట్టి బంగారు వస్తువులు లేక నాణెములు నూరు సంవత్సరాలకు తక్కువగాని కాలం నుండి ఉంటున్నవి లైసెన్సు పొందిఉన్న డీలర్లకుగాని రాష్ట్రేతర కేంద్ర ప్రభుత్వం నిని కొనుగోలుకై నిర్దేశించిన సంస్థకుగాని, ఏదైనా విశ్వవిద్యాలయం లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన మ్యూజియంలకు లేక బంగారు కంట్రోలు కోసు సూచించే సంస్థలకు విక్రయింపవచ్చునని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినది.

దేవాలయాలలో బలిఇచ్చే విధానం

ఆచార్య వినోబాభావే విమర్శ

కలకత్తా, జూన్ 20

దేవాలయాలలో పశువుల బలిఇచ్చే ఆచారపట్ల ఆచార్య వినోబాభావే తమ విచారాన్ని వ్యక్తం చేశారు. తల్లి తమ పిల్లల బలిఇవ్వడాన్ని కోరుతుందా? అని ప్రశ్నించారు.

మానవునికి భగవంతుడు ఇచ్చిన కానుక ప్రేమ. ఈ ప్రేమను అన్ని జీవరాసులకు పంచిపెడియాలి అని అన్నారు. ఈ భూదాన నాయకులు తాము అస్సాంలోని కామరూపులో ఉన్న కామాక్షి దేవాలయాన్ని పశ్చిమ బెంగాల్‌లోని నుదుభూమి జిల్లాలోగల తారాపీఠ దేవాలయాన్ని తాము దర్శించలేదని వీనిని మూసివేయడానికిగల కారణం ఇచ్చట పశువులు బలి ఇవ్వబడుచుండటమేనని వినోబాజీ తెలిపారు.

ఉస్మానియా బి. ఇ. 3, 4 సంవత్సర ఫలితాలు

హైద్రాబాదు, జూన్ 20

1963 మార్చిలో జరిగిన ఉస్మానియా బి. ఇ. 3, 4 సంవత్సర ఫలితాలు దిగువ ఇవ్వబడినవి.

బి. ఇ. 3, 4 [సివిల్]

ప్యాసయిన వారు:-

1841 44 45 46 47 48 49 50 51 52 54 55 56 57 58 61 62 63 65 66 67 71 72 73 74 75 76 77 78 79.

నెం. 1870 అభ్యర్థి కంప్లీటు చేసుకున్నాడు.

దిగువ అభ్యర్థులు ఒక సబ్జెక్టులో తప్పి పోయినారు:-

1843 53 64.

నెం. 1840 మరియు 1859 అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడుతవి.

బి. ఇ. 3, 4 [మెకానికల్]

ప్యాసయినవారు:-

1880 81 85 87 88 89 90 92 97 98 99 1900 1 4 5 6 8 9 10 11 12 13 14 16 17 19 20 21 22 23 25 26 27 29 31 32 34 36 37 38 39 41 49 52 53 5455 56 57 58 61 65 66 67 69 73 74 77 78 80 81 84 85 86 88 89 90 97 98 2000 1 2 3 5 6 7 9 11 12 13 16 18 19 20 24 25.

నెం. 1943 44 మరియు 45 అభ్యర్థులు కంప్లీటు చేసుకున్నారు.

ఒక సబ్జెక్టులో తప్పి పోయినవారు:

1893 94 96 1903 7 15 18 24 28 33 4046 47 48 59 60 62 64 68 70 71 72 75 87 91 93 95 96 99 2004 10 15 21 23.

నెం. 1979 అభ్యర్థి ఫలితం తరువాత వెల్లడి చేయబడుతుంది.

బి. ఇ. 3, 4 [ఎలక్ట్రికల్]

ప్యాసయినవారు:

2037 43 44 52 53 57 58 59 61 62 63 64 66 67 72 73 77 78 80 81 87 95 96 2101 2 5 6 7 12 15 20 23 27 28 29.

నెం. 2098 99 మరియు 2100 అభ్యర్థులు కంప్లీటు చేసుకున్నారు.

ఒక సబ్జెక్టులో తప్పినవారు:

2031 41 49 50 54 65 69 71 76 88 93 2103 4 8 13 16 24 26.

నెం. 2029 79 2109 11 21 25 32 అభ్యర్థుల ఫలితాలు తరువాత వెల్లడి చేయబడుతవి.

బి. ఇ. 3, 4 [మైనింగ్]

నెం. 2160 అభ్యర్థి ప్యాసయినాడు.

ఒక సబ్జెక్టులో తప్పినవారు:

2157 59 61 62.

బి. ఇ. 3, 4 [టెక్స్‌టైల్]

నెం. 2150 అభ్యర్థి ప్యాసయినాడు.

ఒక సబ్జెక్టులో తప్పి పోయినవారు:

2135 43 45 48 49 51 52 56.

బి. టెక్. 1, 2, 3 [ఇంటిగ్రేటెడ్]

[బి. టెక్. 1. [ఇంటిగ్రేటెడ్

ప్యాసయినవారు: 1 3 4 5 6 9 10 11 12 13 14 15 17 19 20 21 23 24 26 27 30 32 35 38 41 43 52 54 60.

ఒకటి రెండు సబ్జెక్టులలో తప్పినవారు: 2 8 18 22 31 34 36 37 40 44 46 50 55 57 58 59 62.

బి. టెక్. 2 [ఇంటిగ్రేటెడ్]

ప్యాసయినవారు: 71 72 73 74 75 76 77 79 80 81 84 87 89 90 91 92 94 95 96 97 99 100 1 2 3 4 5 6 7 9 11 13 15 17.

నెం. 123 అభ్యర్థి కంప్లీటు చేసుకున్నాడు.

ఒకటి రెండు సబ్జెక్టులలో తప్పినవారు: 78 83 85 86 88 93 98 108 10 12 14.

బి. టెక్. 3 [ఇంటిగ్రేటెడ్]

ప్యాసయినవారు: 124 25 26 27 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 58.

ఒకటి రెండు సబ్జెక్టులలో తప్పినవారు: 128 56 57 59.

బి. ఎస్సీ. [సర్వింగ్] 1, 2, 3, 4 సంవత్సర ఫలితాలు

బి. ఎస్సీ. [సర్వింగ్] 1

ప్యాసయినవారు: 1 2 7 8 10 11 13 14 15 16 21 22 23.

బి. ఎస్సీ. [సర్వింగ్] 2

నెం. 39 అభ్యర్థి పైకాలో మైక్రోబయాలజీలో ఒక్క పేపరు ప్యాసయినాడు.

ప్యాసయినవారు: 24 25 30 33 34 36 37 41 43.

సబ్సిడరీ సబ్జెక్టు ఇంగ్లీషులో తప్పి పై తరగతి చదువుటకు అనుమతింపబడినవారు: 26 28 29 31 35 38 40 42.

బి. ఎస్సీ. [సర్వింగ్] 3

ప్యాసయినవారు: 44 46 47 49 50 51 52.

ఒక సబ్జెక్టులో ఫేయిలయినవారు: 48 54 57.

బి. ఎస్సీ. [సర్వింగ్] 4

ప్యాసయినవారు: 61 62 64 65.

ఫ్రెంచి, జర్మన్, రష్యన్ డిప్లొమా కోర్సు

ఫ్రెంచి డిప్లొమా కోర్సు

ప్యాసయినవారు: 1 3 9 10 11 12.

జర్మన్ డిప్లొమా కోర్సు

ప్యాసయినవారు: 1 2 3 4 6 7 9 11 12 13 14 15 16 17 18 20 21 22 23 24 25 26 27 28.

రష్యన్ సీనియర్ డిప్లొమా కోర్సు

నెం. 2 అభ్యర్థి డిటెన్షన్‌తో ప్యాసయినాడు.

నెం. 1 అభ్యర్థి ప్రథమ శ్రేణిలో ప్యాసయినాడు.

నెం. 3 మరియు 5 అభ్యర్థులు ప్యాసయినారు.

ఇనుము ఖరీదు వెండికన్న ఎక్కువ!

ముడి ఇనుము దొరికే ప్రాంతాలకై తీవ్రతర అన్వేషణ

న్యూఢిల్లీ, జూన్ 20

మనము పారిశ్రామిక యుగంలో జీవిస్తున్నాం. ఆధునిక పరిశ్రమలకి ఇనుము, ఉక్కు జీవము. అవి లేకపోతే యంత్రాలుతయారుకావు. యంత్రాలు పనిచేయవు. అందుచేత నేడు ఇనుపగనులనుంచి ముడి ఇనుము తవ్వడం ప్రపంచము అంతటా అది శీఘ్రగతిలో అభివృద్ధి పొందుతున్న పరిశ్రమ.

ప్రపంచానికి కావల్సినంత ముడి ఇనుము ఉందా? అని అడిగితే మొదట ఓ లేకే, "అంట్రాం" ఇనుము ఏ మయినా తి టామా? తిరిగి కరిగిస్తే అది మళ్ళీ యంత్రాలు చేయడానికి ఉపయోగిస్తుంది కదా అంటా" నిజానికి నేటి నాగరికతకి ఇనుమే మూలస్తంభం. జాగ్రత్తగా ఆలోచిస్తే ప్రపంచానికి కావల్సినంత ఇనుము లేదని చెప్పవల్సి ఉంటుంది.

ఉదాహరణకి చైనాలో పరిస్థితి చూడండి పశ్చిమ జర్మనీలో సగటున ఒకవ్యక్తి ఉపయోగిస్తున్నంత ఇనుము గనుక చైనాలో ప్రతివ్యక్తికీ లభించాలంటే ప్రపంచములో ఇతర దేశాలన్నీ కలసి ప్రస్తుతము ఉత్పత్తి చేస్తున్నంత ముడి ఇనుము ఒక్కచైనాకే కావలసి ఉంటుంది. చైనాలో ఇనుపగనులు చాలా మంచివి ఉన్నా వారికి కావలసిన దానికన్న పదిరెట్లు తక్కువ. దీని వల్ల చైనా పశ్చిమరాజ్యాల పద్ధతిలో ముందంజ వేయాలంటే చైనా ప్రపంచాన్ని అంతటినీ జయించి అక్కడున్న ముడి ఇనుము అంతా నశపర్చుకొని నేడు చైనాలో ఉన్న పరిస్థితులు ఇతర దేశాలలో కల్గ చేయవల్సి ఉంటుంది. ఈనగ్న సత్యాన్ని ఏ కమ్యూనిజము కూడా మార్చజాలదు. అందుచేతనే ఇనుము ప్రపంచ రాజకీయాలలో కీలక స్థానము వహిస్తోంది. చైనాదురాక్రమణకి సామ్రాజ్యకాంక్షకి మూలకారణం తమ రాజకీయ సిద్ధాంత వ్యాప్తికన్న ముడి పదార్థాల సేకరణ అన్నసంగతి గుర్తుంచుకోవాలి. అందుచేతనే అన్ని దేశాలు ప్రపంచములో ముడి ఇనుము దొరికే ప్రాంతాల నన్వేషిస్తున్నాయి. అభివృద్ధి పొందిన దేశాలలో ఇనుము కరిగించే కేంద్రాలుకూడా ముడి ఇనుము కోసము ఇతర ప్రాంతాలలో ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఉదాహరణకి జర్మనీలో కంపెనీలు ఆఫ్రికాలో కొత్తగా లభించే ఇనుముగనుల కోసము ప్రయత్నిస్తున్నాయి. జర్మన్ భూగర్భ పరిశోధకులు ప్రొఫెసర్ హేన్సర్ డాల్ఫ్, డాక్టరు వెర్నర్ స్కెల్‌మన్ ప్రపంచములో ఉన్న ఇనుముగనులగురించి పరిశీలనలు సాగిస్తున్నారు. వారి పరిశోధనల ఫలితముగా ప్రపంచములో అనేక చోట్ల మంచి ఇనుపగనులున్నాయని కనిపెట్టారు. కాని ఆ ముడి ఇనుములో ఇతర లోహాలు కల్సి ఉండడముచేత వాటినుంచి ఇనుము తయారు చేయడానికి ఇనుము ఖరీదు వెండికన్న ఎక్కువ అవుతుంది.

ప్రపంచములో కొత్తగా కనిపెట్టిన ఇనుపగనులన్నీ ఎర్రమట్టి ప్రాంతాలలో ఉన్నవి. ఇటువంటి గనులు ఎక్కువగా ఉష్ణమండలాలలో ఉన్నాయి జర్మనులు ఈ గనులను గురించి పరిశీలనలు జరిపారు. గత యుద్ధానికిముందు వీరు సెలిచిన్ దీవిలో పరిశోధనలు సాగించారు. జర్మనులు, ఫ్రెంచివారు కలసి గినీలో గనుల గురించి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇండోనీషియన్ ప్రభుత్వం బోర్నియోలోని కుకుసాన్ కొండలలో గనులని శోధిస్తోంది. అమెరికన్లు ఫిలిప్పీన్సులో ఇనుముగనులు చవకగా వినియోగానికి తీసుకురావడానికి లక్షలాది డాలర్లు ఖర్చు పెడుతున్నారు, క్యూబాలో గనులుకూడా ఇప్పుడిప్పుడే ప్రపంచ రాజ్యాల నాకర్షిస్తున్నాయి. ఇవి కొత్తగా ఏర్పడుతున్న గనులు. అందుచేత ప్రపంచంలో ఇనుముకొరత ఏర్పడే భయము లేకపోవచ్చు.

(గ్లోబల్)

ప్రస్తుతాంశం:

విదేశాలతో భారతదేశ వాణిజ్య సంబంధాలు

ఇటీవల ప్యారిస్‌లో ఇండియా సహాయసంస్థ సమావేశం జరిగిన తరువాత వారంరోజులలోగానే సోవియట్ యూనియనుతో మనదేశము కొత్త వాణిజ్యపు ఒడంబడికను చేసుకోవడం నిజంగా విశేషమనేచెప్పాలి. ఇతర దేశాలనుండి సహాయముకంటే కూడా వానితో వాణిజ్యాన్నే మనం కోరుతున్నాము. ఈ వాణిజ్యంవల్ల విదేశద్రవ్యం పుష్కలముగా లభించి ఇతర దేశాలకు మనం చెల్లించవలసిందంటూ వుండదు. అయితే ఈ విషయములో మనం పెక్కు ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసివుంది. అంతర్జాతీయ వాణిజ్యరంగంలో పోటీతీవ్రంగాఉంది. అన్నిదేశాలూ తమతమ వస్తువులకోసం మార్కెట్లకు తాపత్రయపడుతున్నాయి. అందువల్ల వస్తువుల ధరలను తగ్గించవలసివస్తున్నది. ఈ విషయంలో కొన్నిదేశాలయితే ఉమ్మడిగా వ్యవహరిస్తున్నాయి. మాటవరుసకు యూరపుదేశాలతో మనకున్న వాణిజ్యాన్నే తీసికొందాము. ఈ వాణిజ్యముతో ఏటా మనకు 180 కోట్లు రూపాయలుదాకా కొరత పడుతూవుంది. ఇతర పాశ్చాత్య దేశాలతోటి వాణిజ్యంకూడా ఇదేతంటే ఏమంత మెరుగాలేదు. పోతే పశ్చిమయూరోపియన్ దేశాలతోటి వాణిజ్యసంబంధాలను పెంపొందించుకోవాలనీ మనం కొంతకాలముగా ప్రయత్నిస్తున్నాము. ఈ విషయములో కొంత ప్రోత్సాహకరమైన సూచనలే కనపడుతున్నాయి అయితే కొన్ని ఇబ్బందులు కూడా లేకపోలేదు. ఉదాహరణకు మనం ఎగుమతిచేయగల వస్తువులలో మనకు అంతగా అనుకూలమని చెప్పదగిన మార్కెటేమీలేదు; కాగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మనపరిశ్రమలలో తయారయ్యేవస్తువులకు తగిన మార్కెట్లను అన్వేషించవలసిన అవసరంకూడా వుంది. కొన్ని సంవత్సరాలుగా భారీ యంత్రాలూ, తదితర వస్తువులను విరివిగా దిగుమతి చేసికొంటూ వచ్చినందువల్ల మన విదేశీ మారకం ద్రవ్యపు వనరులు క్రమంగా తరిగిపోయాయి. మనకు ఎంతగానో అవశ్యకమైన విదేశీద్రవ్యాన్ని అర్జించాలంటే ఎగుమతులను ఎక్కువ చేయాలి. మిత్రదేశాలనుండి లభించిన ఋణాలను తీర్చివేయడానికి మనదేశం ఎట్టి పడికుకులు లేకుండా ఘోరగతిన ఆర్థికాభ్యుదయాన్ని సాధించడానికేమి ఎగుమతులను ఎక్కువచేయడము ఎంతయినా అవసరం. కనుకనే మన దేశంలో ఎగుమతిదార్లకు అనేక సహాయాలు కల్పించబడ్డాయి. ఈ సంవత్సరం 750 కోట్ల రూపాయల విలువగల వస్తువులను ఎగుమతి చేయాలనేది లక్ష్యంగా పెట్టుకొన్నాము. గత సంవత్సరం కంటే ఇది 40 కోట్ల రూపాయలు ఎక్కువ. పోతే మూడవ ప్రణాళిక మిగిలిన కాలంలో మన ఎగుమతులను ఏడాదికి 50 కోట్ల రూపాయల మేరపున పెంపొందించాలని మనము కోరుతున్నాము. గతవారం మాస్కోలో సోవియట్ యూనియన్ ఇండియాల మధ్య కుదిరిన 5 సంవత్సరాల వాణిజ్య ఒడంబడిక వల్ల ఈ ఉభయదేశాల మధ్య వాణిజ్యం రెట్టింపుఅయ్యే అవకాశముంది. వచ్చే మూడుసంవత్సరాలలో దీని విలువ 50 కోట్లనుండి 100 కోట్లకు పెరుగవచ్చును. ఈ రెండు దేశాలమధ్యా జరిగే ఎగుమతి, దిగుమతులలో ఆరేడు వందల రకాల వస్తువులున్నాయట. ఈ ఒడంబడిక క్రింద మనం సోవియట్ రష్యానుండి దుక్కు ఇనుము, ఉక్కు, నాన్ ఫెరస్ లోహాలు, ఎరువులు ఇంకా పెక్కు వస్తువులతోపాటు దాదాపు 10 లక్షల టన్నుల పెట్రోలియం ఉత్పన్నాలను కూడా దిగుమతిచేసికొంటాం. పోతే మనదేశం నుండి సోవియట్ యూనియనకు ఎగుమతి చేయతగిన వానిలో లఘుఇంజనీరింగ్ వస్తువులు, మీడియం ఇంజనీరింగ్ వస్తువులు, రసాయనిక పదార్థాలు, ప్లాస్టిక్ వస్తువులు మొదలగునవి వుంటాయి. వీనితోపాటు జనపనారవస్తువులు, మూటలు, గూనె విత్తులు, తేయాకు వంటి సాంప్రదాయకమైన వస్తువులను కూడా మనము ఎప్పటిమాదిరిగానే ఎగుమతి చేస్తూనే వుంటాము. పోతే పాదరక్షల ఎగుమతి ఏడాదికి 3 లక్షల జతలనుండి, కనీసము 6 లక్షలదాకా పెరుగవచ్చును. మన ఎగుమతులలో సగానికిపైగా తయారయిన వస్తువులే వుంటాయి. జనపనార వస్తువులు, సూటు వస్త్రాలు, ఊలుగుడ్డ, పాదరక్షలు, తోలు వస్తువులు మొదలయినవి. వీనితో కొన్ని మనదేశములో క్రొత్తగా నెలకొన్న చిన్నతరహా పరిశ్రమలు, మధ్యతరగతి పరిశ్రమలూ తయారయినట్టివి. ఈవిధముగా సోవియట్ యూనియన్‌తో మన వాణిజ్యసంబంధాలు విస్తృతము చేయబడనున్నాయి. సోవియట్ యూనియన్‌తోపాటు, పోలండ్, హంగరీజెకోస్లొవేకియాలతో కూడా వాణిజ్యాన్ని రెట్టింపుచేసికోవాలని మనం ప్రయత్నిస్తున్నాము. ఈదేశాలు లోగడ మనకు ఋణముగా యిచ్చిన మొత్తాలలో కొంతభాగాన్ని, ఎగుమతుల ద్వారా తీర్చుకొంటున్నాము. మనకు అవసరమైన వివిధ ద్రవ్యాన్ని గ్రాంటుల ద్వారానూ, ఋణాల ద్వారానూ కాకుండా సాధ్యమైనంతవరకు ఎగుమతులను పెంపొందించడంవల్ల సంపాదించాలని మన కోరిక. దీనికి అనుగుణ్యంగానే మన వాణిజ్యవిధానాలను చేసికొంటున్నాము.

ఆర్జెంటినాలో విమాన దళ అధికారుల అరెస్టు

బోనస్ ఐరెస్, జూన్ 20

రవాణ మంత్రాంగంనుండి అందిన సమాచారాన్ని అనుసరించి అర్జెంటినా విమానదళ అధికారులుకొందరు అరెస్టు చేయబడినారు. వీరి అరెస్టుకు దారితీసినకారణాలేమిటో తెలియరాలేదు. కాని సోవియట్ యూనియన్ ఇండియాల మధ్య కుదిరిన 5 సంవత్సరాల వాణిజ్య ఒడంబడిక వల్ల ఈ ఉభయదేశాల మధ్య వాణిజ్యం

లేఖావళి

పంచాయతీ సమితిలోని తొలగించబడిన ఉపాధ్యాయులు

ఆర్యా!

తాండూరు పంచాయతీ సమితి బ్లాకులో అత్యవసర పరిస్థితి దృష్ట్యా తొలగించబడినట్టి ఉపాధ్యాయులను తిరిగి నియమించుటకు జాగుచేయుచున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారముగా, ఏప్రిల్ లో తొలగించుకొని మళ్ళీ తొలగించినారు. ఈ విషయమును గూర్చి సమితి ఆఫీసునకు ఉపాధ్యాయులు ఎన్నిమారులు మొరపెట్టుకొనినను తగు సమాధానము చెప్పువారు లేరు. కనుక తాండూరు సమితి ఆఫీసు యొక్క ఈ నిర్లక్ష్య వైఖరిని గురించి ప్రభుత్వము పరిశీలించి తగు చర్య వెంటనే గైకొని తొలగించబడిన ఉపాధ్యాయుల జీవనోపాధిని కల్పించి మేలు చేకూర్చాలని కోరుచున్నాము.

తాండూరు 20-6-63 | ఇట్లు కె. లక్ష్మయ్య

బర్మా ప్రభుత్వానికి లొంగిపోయిన తిరుగుబాటు నాయకుడు

రంగూన్, జూన్ 20

కాచిన్ రాష్ట్రంలోని తిరుగుబాటు దార్ల ప్రభుత్వంలోని ప్రముఖ సభ్యుడు సాథెట్ వా బర్మా ప్రభుత్వ అధికారులకు లొంగిపోయాడని ఇక్కడికి వార్తలందాయి.

ఈ తిరుగుబాటు ప్రభుత్వంలో సాథెట్ వా విదేశ వ్యవహారాలశాఖను నిర్వహించుతున్నాడట.

రొడేషియా ఫెడరేషన్ భవిష్యత్తు

ఈ నెల 28 న విక్టోరియా ఫాల్స్‌వద్ద సంప్రదింపులు

సోలిస్బరీ, జూన్ 20

రొడేషియా ఫెడరేషన్‌ను రద్దుచేసే విషయమై ఈనెల 28 న విక్టోరియా జలపాతంవద్ద జరిగే సమావేశానికి తమ ప్రభుత్వ ప్రతినిధి హాజరు కాబోనని న్యాసాల్యాండ్ ప్రధాని హాస్టింగ్స్ బాండా నేడు ప్రకటించారు. ఈసమావేశానికి న్యాసాల్యాండ్ అధికార ప్రతినిధివర్గాన్ని పంపకపోయినాకరు ఇద్దరు పరిశీలకుల పంపగలదని ఆశింపబడుచున్నది.

క్రైటన్, రెడ్రల్ మరియు ఉత్తర దక్షిణ రొడేషియా ప్రభుత్వాలు ఈ సమావేశ లో పాల్గొనడానికి అంగీకరించాయి.

నేఫాలో అభివృద్ధిపథకాలకు రు. 184 లక్షలు

షిల్లాంగ్, జూన్ 20

నేఫాలో అభివృద్ధి కార్యక్రమాలయి ప్లానింగ్ కమిషన్ 1962-64కు గాను రు. 184.72 లక్షల మంజూరు చేసింది. మూడవ ప్రణాళికలో ఈ సంవత్సరానికయిపరిశీలించబడ్డప్రాంతాలన్నింటికిగాను 700 లక్షలు కేటాయింపబడినవి.

నేఫా గవర్నర్ అవినవు పటవారీ దారు లూధ్రా పత్రికా ప్రతినిధులకు ఈవిషయం తెలి

సీనీ-జగత్తు

(మా సినిమా ప్రతినిధి)

లాభాలకోసం పౌరాణికాలు, సాహసిక ప్రయోగాలకోసం సాంఘికాలు

తెలుగు సినిమా రంగానికి చాలావరకు కథాదారిద్ర్యం ఏర్పడినట్లు కనిపిస్తున్నది. పోనీ కథా దారిద్ర్యం అనడానికి రచయితలు ఒప్పుకోకపోయినా ఉత్తమ విలువలుగల కథల్ని చిత్రాలుగాతీసే సాహస దారిద్ర్యమైనా సంభవించిందనాలి. లేకపోతే తీసిందే తీయడంగా పెట్టుకుంటారా?

తెలుగులో చలన చిత్రాలు తీయడం ప్రారంభమైన కాలంలో తీసిన పౌరాణికాలన్నీ మళ్ళీ తీస్తున్నారు. భేషుగ్గా ఉంది. నాటి నటులు వేరు, నేటి నేటి నటులువేరు. నాటి సాంకేతిక విలువల కన్న నేటి విలువలు హెచ్చినమాట వాస్తవం. కాబట్టి పౌరాణిక గాథల్ని పిలున్నంతగా నవీనంచేసి వాటిని అధునాతనాభిరుచులతో మిళాయించి కొత్త కొత్తగా తీస్తున్నారు. ఈపౌరాణికాల్లో కథలు మనకు తెలియనివి కావు; అయినా ఒక రససిద్ధిని ప్రేక్షకులు పొందుతున్నారు. ఇందుకు ఇటీవల సి. పుల్లయ్య, సి. ఎస్. రావులు నిర్మించిన "లవకుశ" ఒక తార్కాణ. పౌరాణిక గాథల్లో ఒక అలౌకిక విశ్వజనీన వ్యక్తిత్వాలుకనిపిస్తాయి. ప్రేక్షకుల రసకళాల అభిరుచులను పోషించడానికి అనువైన ఘట్టాలుంటాయి. మోతాదును చూసుకుంటూ హాస్యము పెట్టవచ్చు. దర్బారుసెట్స్ వేసుకుని నృత్యాలూ చూపించవచ్చు. పౌరాణిక పాత్రలవైనా సెక్సపీలుకు గురిచేసినా అంత ఎబ్బెట్టు అనిపించదు, తీవ్ర విమర్శలు రావు. తెలుగువారి ప్రత్యేకత అనిపించుకోగల పద్యాలను కమ్మగా గుప్పించవచ్చు. కంటికినదగ్గ కాస్ట్యూమ్స్ వాడుకోవచ్చు. దర్శనీయమైన ప్రకృతి దృశ్యాలను సెల్యూలాయిడ్ మీదికి ఎక్కించవచ్చు. కథానుకూలంగా జిట్టికుప్పాట్లు పెట్టుకొని వినోదాత్మకంగా చిత్రాన్ని సమర్థించవచ్చు.

కథ దారిద్ర్యం-కాదుకాదు-ఉత్తమ విలువలుగల కథలనుఖూనీచేయకుండా జాగ్రాఫిసు ఫిట్లతో పట్టీలు కొట్టించకుండా నిర్మించే సాహస దారిద్ర్యం ఉన్నన్నినాళ్లు నిర్మాతలు పౌరాణికాలవైపు శ్రద్ధచూపటమే మంచిది.

ఉత్తమ స్థాయిలో పౌరాణికాలు నిర్మించి ప్రజాభిమానాన్ని చూరగొని లాభాలార్జించే అవకాశాలు లేకపోలేదు. కేవలం వ్యాపార దృష్టితో పౌరాణికాలు సృష్టించి వాటిద్వారా వినోదం విజ్ఞానం అందించి ఆ చిత్రాల మీదవచ్చే లాభాలు ఆధారపరుచుకొని ఉత్తమ సాంఘికాల నిర్మాణానికి సాహసించే అవకాశం వినియోగించుకోవచ్చు. నిర్మాతలు నాల్గు పౌరాణికాలుతీసి ఒక్క సాంఘిక చిత్రానికి గట్టిపునాదులు వేసుకోడం మంచిది. సాంఘికాలు ముమ్మరంగా తీస్తే విలువలు నశించిపోతున్నాయి. తెలుగు చిత్రాల్లో కథలన్నీ సన్నివేశాలన్నీ ఒకే మోస్తరుగా తయారవుతున్నాయి. ఈ ప్రమాదం తప్పేందుకు విలువైన సాంఘికాలు ఉత్తమ నిర్దుష్ట స్థాయిలో నిర్మించేందుకు నిర్మాతలు పౌరాణికాలను మూలధనంగా వాడుకోడం అవసరం.

మద్రాసు సినిమా రంగంలో ఇప్పుడు తయారవుతున్న పౌరాణికాల సంఖ్య చూస్తుంటే నిర్మాతలు పౌరాణికాల్లోని ప్రజాకర్షణ శీలత్వాన్ని గుర్తించారనే చెప్పాలి. ప్రస్తుతం నిర్మాణమౌతున్న పౌరాణికాలు గమనించండి—

శ్రీ వెంకట్రామా ఫిల్మ్సువారి "విష్ణుమాయ" విడుదలకు సిద్ధంగా ఉందట. వెంకట్రామ పిక్చర్స్ అనే కొత్త సంస్థ బాలయ్య, కాంతారావు, హరనాథ్. జి. వరలక్ష్మి, కృష్ణకుమారి మరికొందరితో "కాళహస్తీ మహాత్మ్యం" నిర్మిస్తున్నారు. ఎన్. టి. రామారావు శ్రీకృష్ణుడుగా అశ్వనీ ప్రొడక్షన్స్ వారు "శ్రీకృష్ణ సత్యభామ" నిర్మిస్తున్నారు, దీనికి దర్శకుడు రజనీకాంత్, రచన సముద్రాల, రచయిత కనిసెట్టి సుబ్బారావు, "భక్తకుచేల" చిత్రాన్ని సి. ఎస్. ఆర్. కాంతారావు, కుచలకుమారి, మళయాళ తార తిక్కురశి మున్నగువారితో సమర్పించబోతున్నారని తెలుస్తున్నది.

ఏమైనా పౌరాణికాలను నిర్మాతల దృష్టితోగాని, ప్రేక్షకులదృష్టితోగాని ఆహ్వానించడం మంచిదిగానే తోస్తున్నది.

అమరశిల్పి జక్కన

అవకుశ తర్వాత జనాకర్షణ పొందిన తారాగణంతో ఈస్టుమన్ కలర్ లో నిర్మించబడుతున్న "అమరశిల్పి జక్కన" ఒక చక్కని చిత్రం కాగలదనుకుంటున్నారు. ప్రముఖ ఛాయా గ్రాహకుడు దర్శకుడు బి. ఎస్. రంగా విక్రం ప్రొడక్షన్స్ బ్యానర్ క్రింద దీన్ని సమర్పిస్తున్నారు. అందాల నాట్యతారా వి. సరోజాదేవి, వెండితెర హీరో నాగేశ్వరరావు; నాయకీ నాయకులు. సంగీతం రాజేశ్వరరావు; దాశరథి, సి. నారాయణరెడ్డి పాటలు వ్రాశారు.

నర్తనశాల

నిర్మాతగా కొన్ని చక్కని పౌరాణికాల్ని అందించిన లక్ష్మీరాజ్యం "నర్తనశాల" నిర్మిస్తున్నది. చారిత్రక పౌరాణిక చిత్రాలను తీర్చిదిద్దడంలో శేషుషి చూపిన కమలాకర కామేశ్వరరావు దర్శకుడు. రచన సముద్రాల. ఈ చిత్రంద్వారా స్వర్గీయ వేమూరి గగ్గయ్య కుమారుడు రంగస్థల నటుడు వేమూరి రామయ్య సినీరంగానికి పరిచయమౌతున్నాడు. హేమాహేమీలు ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, ధూళిపాళ, ఎల్. విజయలక్ష్మి, దండమూడి రాజగోపాల్, రేలంగి, సంధ్య; ప్రభాకరరెడ్డి మున్నగువారు నటిస్తున్నారు. సుసర్లదక్షిణామూర్తి సంగీతం సమకూరుస్తున్నారు.

కీచకవధ

హైద్రాబాదులోని చిత్ర నిర్మాణ సంస్థ అజంతా ఆర్టుపిక్చర్స్ ప్రయివేటు లిమిటెడ్ వారు "కీచకవధ" నిర్మిస్తున్నారు. సార్వభౌమ-అమానుల్లాల దర్శకత్వాన షూటింగు విజయ-వాహినిలో సాగుతున్నది. అనిసెట్టి రచన, పెండ్యాల సంగీతం, జి. వరలక్ష్మి, గిరిజ, కాంతారావు, నాగయ్య, హరనాథ్, చలం, మహాంకాళి వెంకయ్య మున్నగువారు నటిస్తున్నారు.

కన్యకాపరమేశ్వరికథ

వైశ్యుల ఇలవేల్పు "వాసవీ కన్యకాపరమేశ్వరికథ"ను నాగేంద్ర ప్రొడక్షన్స్ వారు చిత్రీకరిస్తారని తెలుస్తున్నది. సినిమా రచనకు ఒరవళ్లుదిద్దిన తాపీధర్మారావు, పి. ఆర్. కొండిన్య స్క్రిప్టు తయారుచేస్తున్నారట. తాపీ చాణక్య దర్శకుడు, టి. వి. రాజు సంగీతం. ఇందులో ఎస్. వి. రంగారావు, రేలంగి, రాజనాల, సి. ఎస్. ఆర్, కాంతారావు, హరనాథ్, రామకృష్ణ, పద్మనాభం, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, వంగర, రామకోటి, రాజబాబు, జి. వరలక్ష్మి, సంధ్య, గిరిజ, సూర్యకాంతం మున్నగువారు నటిస్తారని తెలుస్తున్నది.

వేములవాడ భీమకవి

కేవలం పౌరాణికం కాకపోయినా జానపదచ్ఛాయల్లో పౌరాణికపు హంగులతో జగదాంబా ప్రొడక్షన్స్ వారి "వేములవాడభీమకవి" తయారవుతున్నాడు. రచన సముద్రాల, కెమెరా అన్నయ్య, దర్శకుడు హన్సార్ కృష్ణమూర్తి, సంగీతం సుసర్లదక్షిణామూర్తి; జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, ప్రభాకరరెడ్డి నటిస్తున్నారు.

గొల్లభామ

వయ్యారాలతో అందాలతో నృత్యాలతోనే కాక నటనతోకూడా ప్రేక్షకుల్ని అలరించగల నటీమణి బి. సరోజాదేవి శేఖర్ ఫిల్మ్సువారి గొల్లభామలో నటిస్తున్నది. ఎన్. టి. రామారావు నాయకపాత్ర ధరిస్తూన్నారు. జూనియర్ సముద్రాల రచన, టి. వి. రాజు సంగీతం, నృత్యం వెంపటిసత్యం, పాటలు సి. నారాయణరెడ్డి, దర్శకుడు నిర్మాత సోమశేఖర్.

ఈచిత్రవార్తలు గమనిస్తే తెలుగు సినిమాలో మళ్ళీ ఒక పౌరాణిక యుగం ప్రారంభమౌతున్నదనిపించక పోదు. లాభాలకు పౌరాణికాలు, ఉత్తమ నిర్దుష్ట ప్రయోగాత్మక కృషికి సాంఘికాలు-ఇదే సిద్ధాంతం ప్రస్తుత వాతావరణంలోంచి అవతరిస్తే శుభం.

జగపతి పిక్చర్స్ వారి కొత్త చిత్రం

జగపతి పిక్చర్స్ వారు తమ (మూడవ) నూతన చిత్ర నిర్మాణాన్ని శ్రీసారథీస్టూడియోస్‌లో ఈ నెల 19వ తేదీ బుధవారంనాడు ప్రారంభించారు. ఈ చిత్రమేకాక ఇకముందు తమ చిత్రాలన్నీ హైద్రాబాదులోనే నిర్మించడానికి జగపతి పిక్చర్స్ వారు తలపెట్టారు.

ముహూర్త సమయంలో శ్రీసారథీ స్టూడియోస్ సిబ్బందికి నిర్మాతలు నూతన వస్త్రాలు బహూకరించడం ద్వారా కొత్త సంప్రదాయం సృష్టించారు. యువకుడైన నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్ అభ్యాగతులకు స్వాగతం చెప్పారు. మైకామాగ్నెట్ శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు కెమెరా "స్విచాన్" చేశారు. శ్రీ కె. శ్రీనివాసరావు (నవయుగ ఫిల్మ్స్) క్లాపర్ బాయ్‌గా వ్యవహరించారు.

చిత్రంలో నాయకీ నాయకులుగా నటిస్తున్న ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి పాల్గొన్న ఘట్టం ఒకటి ప్రథమంగా షూట్ చేయబడింది.

ఈ చిత్రానికి ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. కె. వి. మహాదేవన్ సంగీతం కూర్చుతారు. కెమెరా సి. నాగేశ్వరరావు, ఆర్టు జి. సుబ్బారావు; దర్శకుడు వి. మధుసూదనరావు. ఈ సంవత్సరాంతానికి చిత్ర నిర్మాణం పూర్తి చేయబడి వచ్చే సంవత్సరం తొలి దినాల్లో వాణి ఫిలింస్ ద్వారా విడుదల చేయడానికి చురుకుగా జగపతి యూనిట్ పనిచేయనున్నది.

ప్రత్యగాత్మ చిత్రం

హైద్రాబాదు శ్రీ సారథీ స్టుడియోస్‌లో దర్శకుడు కె. ప్రత్యగాత్మ వేగంగా ప్రసాదు ఆర్టుపిక్చర్స్ ఐదవ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈనెలలో వరుసగా 20వతారీఖుదాకా షూటింగ్ సాగింది. శ్రీశ్రీ వ్రాసిన ఒకపాటను ఘంటసాల పాడగా హీరో నాగేశ్వరరావు, నాట్యతార ఎల్. విజయలక్ష్మితో చిత్రీకరించారు. ప్రత్యగాత్మ హైద్రాబాదులో మునుపు ఏచిత్రాల్లోనూ చూపించబడని అనేక దర్శనీయ స్థలాలను యీచిత్రంలో వినియోగించుకుంటున్నారు. ఇటీవలనే సౌబత్ పహాడ్‌పై షూటింగు జరిగింది. దాశథి వ్రాశసిన మరో ఖవాలీ పాట పి. సుశీల పాడగా హీరోయిన్ కృష్ణకుమారితో త్వరలో చిత్రీకరిస్తారు. హైద్రాబాదు వీధుల్లో కూడా నాగేశ్వరరావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి పాల్గొన్న కొన్ని పాట్లుతీశారు. చిత్రంలో ఉండే మొత్తం 8 పాటలలో 5పాటలు రికార్డయి పోయాయి. కొసరాజు, నారాయణరెడ్డి కూడా పాటలు వ్రాశారు. గుల్షన్‌నందా హిందీనవల "పత్థర్‌కి పహోంట్" ఆధారంగా స్క్రీన్‌ప్లే దర్శక రచయిత ప్రత్యగాత్మ తయారు చేశారు. ప్రద్మనాభం, సూర్యకాంతం, రమణారెడ్డి, సంధ్య కూడా ఇందులో నటిస్తున్నారు.

కలవారి కోడలు

రఘురాం ఫిల్మ్స్‌వారి "కలవారి కోడలు" చిత్ర నిర్మాణం మద్రాస్ వీనస్ స్టుడియోస్‌లో వచ్చేవారంలో సాగుతున్నది. దర్శకుడు పేమాంబర ధరరావు నిరంతరంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు, "విరిసిన వెన్నెల నేను" అంటూ సి. నారాయణరెడ్డి వ్రాసిన ఒకపాట పి. సుశీల పాడగా ఈనెల 11న రికార్డు చేశారు. కథానాయకుని భార్యగా నటించే గిరిజతో ఈపాటను చిత్రీకరిస్తారు. హీరోగా ఎన్. టి. రామారావు హీరోయిన్‌గా కృష్ణకుమారి నటిస్తారు. కృష్ణకుమారితో మరోపాట ఈవరకే చిత్రీకరించారు. చిత్రానికి మాటలు వ్రాస్తున్న నార్ల చిరంజీవియే ఆపాట వ్రాశారు. రమణారెడ్డి, సూర్యకాంతం, చలం, పద్మనాభం, నూతనతార గీతాంజలి, ప్రభాకరరెడ్డి, హేమలత కూడా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని వాణి ఫిలిన్ వారు విడుదల చేస్తారు.

టిబెట్, భారత దేశాలు 1954

ఏప్రిల్ 29న వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న రెండు నెలలకు చౌ ఎన్ లై 1954జూన్ 25-27ల మధ్య భారతదేశానికి వచ్చారు. ఈ ఒడంబడిక ఉపోద్ఘాతంలో పంచశీల పంచ సిద్ధాంతాలు పొందుపరచబడ్డాయి.

చౌఎన్ లై 1954జూన్ 25న ఢిల్లీ చేరగానే" చైనా ప్రజలు, ప్రభుత్వం, భారత ప్రజలతోనూ, ప్రభుత్వంతోనూ స్నేహ సంబంధాలకు ఉవ్విళ్ళూరుతున్నారు. ఆసియాలోను, ప్రపంచంలోనూ శాంతి పరిరక్షణకు చైనా భారత దేశాలలోని 960 మిలియన్లు ప్రజల సఖ్యత అత్యంతా వశ్యకం"అని అన్నారు.

మరునాడు జూన్ 26న చైనా ప్రధాన మంత్రి ప్రభుత్వ విందులో మాట్లాడుతూ, ఆసియాలో శాంతి పరిరక్షణకు భారతదేశం చేస్తున్న కృషిని ప్రశంసించారు. శాంతి స్థాపనకు కంకణం కట్టుకున్న భారత దేశం వంటి దేశం తమకు పొరుగు దేశం కావడం సంతోషదాయకమనీ, కొరియాలో శాంతి స్థాపనకు భారతదేశం ప్రశంసనీయమైన కృషి చేసిందనీ, ఇండో-చైనాతో శాంతి స్థాపనకు జెనీవా సమావేశంలో కూడ భారతదేశం ఎంతో కృషిచేసిందనీ చౌఎన్‌లై మెచ్చుకున్నారు. ఆసియాలో శాంతి రక్షణకు భారతదేశం వహిస్తున్నపాత్ర ఎంతగానో వుపకరించగలదన్నారు కూడ.

1954జూన్ 28న చైనా భారత ప్రధాన మంత్రులుచేసిన సంయుక్త ప్రకటనలో పంచశీల సిద్ధాంతాలు పునరుద్ఘాటించ బడ్డాయి. అయితే చౌఎన్‌లై భారతదేశంపచ్చి వెళ్ళి మూడు వారాలు తిరుగక మునుపే భారత ప్రాంతంపై తొలిసారిగా తనహక్కును చైనా ప్రకటించింది. ఉత్తరప్రదేశ్‌లోని బారాహతీ ప్రాంతంలో భారత సేనలు దిగాయంటూ ఆచైనా అధిక్షేపణ తెలుపుతూ తన హక్కును కూడా ప్రకటించింది. 1954 ఆగస్టులో చైనా సేనలు బారాహతీలోకి ప్రవేశించడానికి ప్రయత్నించాయి.

ఆతర్వాత నెలలలో స్నేహ భావాన్ని ప్రకటిస్తూనే బారాహతీ తన హక్కును కమ్యూనిస్టు చైనా పునరుద్ఘాటిస్తూనే వున్నది. 1955జూన్ 28న బారాహతీలో చైనా సేనలు అక్రమంగా విడిసినందుకు భారతదేశం అసమ్మతిని తెలియచేసింది. 1955 సెప్టెంబరు 15న ఉత్తరప్రదేశ్‌లోని దామ్‌జాన్‌లోకి చైనాసేనలు ప్రవేశించాయి.

సరిహద్దు అతిక్రమణ

పంచశీల సూత్రాలకూ, బాండుంగ్ ప్రకటనకూ తాము కట్టుబడి వుంటామని చెబుతూనే చౌఎన్‌లై ప్రభుత్వం 1956లో తమ సేనలను భారతసరిహద్దు ఆవలి వైపుకు పంపింది. 1958 ఏప్రిల్ 28వ తేదీన ఒకచైనా సాయుధ సైనిక బృందం ఉత్తర ప్రదేశ్‌లో నీలాంగ్‌కు ఒక అర మైలు తూర్పుగా తిష్ఠ వేసింది. 1956జూలై 26వ తేదీన చైనా ప్రభుత్వం తుంజుస్లా కనుమ సరిహద్దు కనుమ కాదని ప్రకటించింది. 1956 సెప్టెంబరు 1,10 తేదీలలో చైనా సేనలు సిప్కి కనుమ దాటి భారతదేశంలోకి చొచ్చుకు వచ్చాయి. 1956 సెప్టెంబరు 20వ తేదీన ఆసేనలు హంప్సాంగ్ ఖుద్ వరకూ వచ్చాయి. బలప్రయోగం చేస్తామని బెదిరించాయి.

చౌఎన్‌లై రెండవ పర్యటన

భారత-చైనా సరిహద్దులో పరిస్థితి యిలా వుండగా చైనాప్రధాని 1956 నవంబరు 28వ తేదీన రెండోసారి న్యూఢిల్లీ వచ్చారు. ఆపర్యటన సందర్భంగా శ్రీ చౌఎన్‌లై రెండు ముఖ్య ప్రకటనలు చేశారు. భారత పార్లమెంటు సభ్యుల నుద్దేశించి ప్రసంగించిన సందర్భంగానూ అదే రోజున ప్రభుత్వం విందు సందర్భంగా ఆయన యీరెండు ప్రకటనలూ చేశారు. చైనా తరువాతి చర్యలనుబట్టి యీ ప్రకటనలు బూటకాలనీ, వారి మాటలకూ, చేతలకూ పొంతనలేదనీ సుస్పష్టమవుతుంది.

1956 నవంబరు 26వ తేదీన భారత పార్లమెంటు సభ్యుల సమావేశంలో శ్రీచౌఎన్‌లై ప్రసంగిస్తూ భారతచైనా సంబంధాలు ప్రపంచ చరిత్రలోనే విశిష్టమైనవని వర్ణించారు. "ఇండియా చైనాలు రెండు పెద్దదేశాలు. వాటి ఉమ్మడి సరిహద్దు కొన్నివేల మైళ్ళ నిడివైనది. ఉభయదేశాల మధ్య చిరకాలంగా వస్తూన్న ప్రగాఢ స్నేహ సంబంధాలు ఉభయ దేశాలకూ గర్వకారణం "అన్నారు శ్రీ చౌఎన్‌లై.

"ఐక్యరాజ్య సమితిలో చైనాకు న్యాయంగా రావలసిన స్థానాన్ని సాధించేందుకు భారతదేశం సాగిస్తున్న కృషిని చైనాప్రభుత్వమూ, ప్రజలూ ఎన్నటికీ మరుపలేరు"అని గూడా ఆయన అన్నారు.

ప్రపంచంలో శాంతి స్థాపనకు భారతదేశం సాగిస్తున్న ఆవిరళ కృషిని ఆయన ఘనంగా ప్రశంసించారు కూడా. శాంతియుత సహజీవన పంచ సూత్రాలను రూపొందించడంలోనూ, ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తొలి మహాసభను ఏర్పాటు చేయడంలోనూ భారతదేశం వహించిన పాత్ర ప్రముఖమైనదనీ, కొరియా, ఇండో-చైనాలలో యుద్ధజ్వాలలను ఆర్పడంలో భారతదేశం అమూల్యమైన దోహదం కూర్చిందనీ కూడా ఆయన అభివర్ణించారు.

అదేరోజు సాయంత్రం ప్రభుత్వము ఏర్పాటుచేసిన విందులో పాల్గొనిస్తూ చైనా ప్రధాని "ఉభయుల సంబంధ బాంధవ్యాల సన్నిహితత్వం" గురించి ప్రస్తావించారు. "భారత దేశములో మాకు మాసొంత అన్నదమ్ములఇంట్లో ఉన్నట్లుగా అనిపిస్తున్నది" అన్నారాయన.

ప్రధాని నెహ్రూను అభినందిస్తూ ఆయన భారత ప్రధానిని భారతప్రజల నాయకుడుగా ప్రపంచశాంతి పరిరక్షకుడుగా, చైనా ప్రజలకు మంచిమిత్రుడుగా అభివర్ణించారు.

ఈమాటలన్నీ విన్నాక మన సరిహద్దుల అతిక్రమణలు, ఇతర సరిహద్దు సంఘటనలు కేవలం స్థానిక చైనాసైనికాధికారులు పరిస్థితిని సరిగా అర్థము చేసుకోకపోవడం మూలముగా సంభవించాయేమోనని చాలా మందికి అనిపించింది.

ఇండియా ప్రభుత్వం 1957 జూన్ 5వ తేదీన టిబెట్టులోని యాటుంగ్‌లో వారి వినియోగం క్రింద లేదా వారి ఆక్రమణలోఉన్న భూములను చైనా ప్రభుత్వానికి తిరిగి ఇచ్చివేసింది.

ఈ వైఖరిని చైనా ఎలా అర్థము చేసుకొన్నది? దీనికి ప్రతిఫలం ఏమిటి? 1957 అక్టోబరు 3వ తేదీన నేఫా ప్రాంతంలోనివాలాంగ్‌లోకి ఒకచైనా దళం చొచ్చుకొనివచ్చి అతిక్రమణ జరిపింది. ఇలా ఒక్కసారేకాదు అటుతర్వాత ఇలా చాలాసార్లు జరిగింది. ఇదంతా వారి దీర్ఘకాలిక యుద్ధతంత్రంలో భాగమని క్రమంగా స్పష్టమయ్యింది. 1958 లో చైనావారు క్రొత్త ప్రాంతాలలో సరిహద్దులను ఇక్కడ కొంతదూరం అక్కడ కొంత దూరం అతిక్రమించడము ప్రారంభించారు. ఆ సంవత్సరం జూలై మాసంలో చైనావారు లడఖ్‌లో ఖుర్నాక్ కోట ఆక్రమించుకొన్నారు. రెండు నెలల తర్వాత సెప్టెంబరులో చైనావారు అక్సాయ్‌చిన్‌కు ఉత్తర భాగములో ఒకచోట భారత గస్తీదళాన్ని పట్టుకొని అయిదువారాలపాటు బంధించి ఉంచి వారిని అవమానపరిచారు. అనేక విధాల బాధించి చివరకు విడిచిపెట్టారు. ఆ నెలలోనే చైనావారు మళ్ళీ ఉత్తర ప్రదేశ్‌లో బారాహుటీలోకి ప్రవేశించారు. అంతేకాదు నేఫాలో లోహిత్ విభాగంలోకి చొచ్చుకొని వచ్చారు.

ఇండియా భూభాగంలో రోడ్డు నిర్మాణం

ఈలోపల చైనావారు లడఖ్‌కు చెందిన అక్సాయ్‌చిన్ ప్రాంతంమీదుగా మోటారు వాహనాలు వెళ్లేకిదుపిలైన రోడ్డు నిర్మించారు. ఇలా నిర్వివాదాస్పదమైన భారతభూభాగం గుండా భారత ప్రభుత్వంవద్ద నుంచి ముందుగా అనుమతి పొందకుండా కనీసం భారత ప్రభుత్వానికి ఈవిషయం తెలియచెయ్యకుండా ఇలా రోడ్డువేసినందుకు భారత ప్రభుత్వం 1958 అక్టోబరు 18 వ తేదీన చైనా ప్రభుత్వానికి నిరసన పత్రము పంపింది. అటుతర్వాత ఉత్తరప్రదేశులో లప్తాల్,సాంధ్రమల్లాలలోచైనావారు స్థావరాలుఏర్పాటుచేసుకొన్నట్లు తెలిసింది

ఇక ఆతర్వాత చైనా హఠాత్తుగా ఒక్కసారి భారతదేశానికిచెందినవిస్తృత భూభాగం తనదే అనడము ప్రారంభించింది. 1958, డిసెంబరు 14 వ తేదీ నాటి భారత ప్రధాని లేఖకు సమాధానం ఇస్తూ చైనా ప్రధాని 1959 జనవరి 23 వ తేదీ నాటి లేఖలో భారత భూభాగానికి చెందిన షుమారు 50000 చదరపు మైళ్ల ప్రాంతం తమకు చెందవలసిఉన్నదని ప్రకటించారు. చైనావారు ఈ ప్రాంతంపై తమ హక్కు ప్రకటించడం ఇదే మొదటిసారి. ఈ లేఖలో చౌఎన్‌లే సంప్రదాయ సిద్ధమైన సరిహద్దు రేఖను అధికారికంగా గుర్తించటం లేదని, చైనా, భారత దేశాల సరిహద్దురేఖ లాంఛన ప్రాయముగా గుర్తించబడలేదనీ పేర్కొన్నారు. చైనా భూగోళ పటాలలో ప్రచురింపబడిన చైనా-భారతదేశాల సరిహద్దు రేఖను గురించి ప్రస్తావిస్తూ చౌఎన్‌లే "ఇప్పుడు దేశంలో ప్రచురించబడుతున్న భూగోళ పటాలలో చైనా సరిహద్దులను గత అనేకదశాబ్దాలుగా చైనా భూగోళ పటాలకు అనుగుణంగానే గుర్తించడం జరుగుతోంది"అని వ్యాఖ్యానించారు.

సరిగ్గా ఈ భూగోళ పటాలను గురించే ప్రస్తావిస్తూ చౌఎన్‌లే పూర్వం 1954 లో భారత ప్రధానినెహ్రూతో అవన్నీ కొమిన్‌టాంగు ప్రభుత్వము తయారుచేసిన పాత భూగోళ పటాలనీ, వాటిని సవరించడానికి చైనా ప్రభుత్వానికి వ్యవధిలేకుండా ఉన్నదనీ అన్నారు.

1959 జూలైలో చైనా సైనికులు లడఖ్‌లో పాంగాంగ్ సరస్సుకుపశ్చిమ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి ఆరుగురు పోలీసులను పట్టుకొని స్వాంగుర్‌లో ఒక శిబిరం ఏర్పాటు చేసుకొన్నారు. ఆగస్టులో తూర్పురంగంలో చైనా సాయుధ గస్తీదళాలుఖంజెమానేలోకి ప్రవేశించాయి. వారులాంగ్జూకు చెందిన భారతీయ సరిహద్దు సావలాన్ని ఆక్రమించుకొన్నారు. 1959 అక్టోబరులో చాంగుచెన్మాలోకి అక్రమంగా ప్రవేశించారు. భారత భూభాగంలోని 40 మైళ్ల ముంగుకువచ్చి అక్కడ భారత గస్తీదళానికి చెందిన ఆనుగురు సైనికులను చంపి, మరో పదిమందిని పట్టుకొన్నారు. అటుతర్వాత నెలలోచైనావారు అక్సాయ్‌చిన్ ప్రాంతానికి పశ్చిమంగానూ, దక్షిణంగానూ ఇంకా ముందుకు చొచ్చుకొనివచ్చి ఆప్రాంతములో రోడ్లు వేశారు.

ఇలా సరిహద్దుల విషయములో రెచ్చగొడుతూనే, కవ్వింపుచర్యలకు పూనుకొంటూనేఉన్న సమయములో 1960 ఏప్రిల్ 19 వ తేదీన చౌఎన్‌లే మూడవసారిభారత ప్రధానినెహ్రూతో చర్చలనిమిత్తం ఢిల్లీ వచ్చారు. మళ్ళీ ఒకసారి ఇండియా, చైనా స్నేహ బాంధవ్యాలను గురించి మెరమెచ్చు మాటలతో ప్రసంగాలు చేసివెళ్లాడు చౌఎన్‌లే-ఆయన ఢిల్లీ వచ్చి రావడంతోనే ఈ నెయ్యపు మాటలు ప్రారంభించారు. ఆయన ఇలా అన్నారు: "చైనా భారత దేశాల స్నేహం చిరకాలంగా ఉన్నది. మన ఉభయులం గతంలో కొన్ని వేల సంవత్సరాలుగా స్నేహంగా ఉంటూ వచ్చాం. మనం ఇకముందు కొన్నివేల ఏండ్లవరకూ స్నేహంగా ఉందాం. మన ఉభయ దేశాల మధ్య స్నేహం ఆచంద్రతారార్కంగా వర్ధిల్లాలని నా ఆకాంక్ష."

న్యూఢిల్లీలో చర్చలు ముగిసిన అనంతరం చౌఎన్‌లే 1960 ఏప్రిల్ 25 వ తేదీన అర్ధరాత్రి జరిగిన ఒక పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఎక్కువగా చైనా భారతదేశాల సరిహద్దులకు సంబంధించిన వివిధ సమస్యలను గురించే ప్రస్తావించారు. ఇది కేవలం ఒక పరిష్కారం కుదరనందువల్ల తాత్కాలికంగా ఏర్పడిన వివాదమనీ, దీని మూలంగా ఇండియా చైనాల స్నేహానికి ఎటువంటి భగంకలుగరాదనీ వివరించారు. ఇండియాకు చెందిన లేదా మరే ఇతర దేశానికి చెందిన భూభాగంపై హక్కు ప్రకటించిన మాట వాస్తవం కాదంటూ చౌఎన్‌లే "మేం ఏ దేశం పైనా దురాక్రమణ జరపం" అన్నారు.

"మెక్ మోహన్ రేఖ దాటం"

చైనా ప్రధాని మెక్ మోహన్ రేఖను గురించి ప్రస్తావించి అది తమకు ఆమోదయోగ్యం కాదనీ అయినా ఆరేఖ దాటి రామనీ, ఆ సరిహద్దు విభాగాలకి సంబంధించి ప్రస్తుత పరిస్థితికి భగంకలగదనీ అన్నారు.

ఈ గోష్ఠిలో ఆయన మరో విషయం కూడా వెల్లడిచేశారు. చైనాకు భూటాన్, సిక్కింలపై ఎటువంటి హక్కులు గానీ లేవనీ, భూటాన్, సిక్కింలతో భారతదేశపు సంబంధాలను మన్నించి గౌరవిస్తామనీ స్పష్టంచేశారాయన.

భారత దేశాన్నుంచి వెళ్లుతూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు పంపిన వీడ్కోలు సందేశంలో శ్రీ చౌఎన్‌లాయ్ "చైనా, భారత ప్రజల స్నేహం అవిచ్ఛిన్నమైంది, చిరస్థాయి అయింది" అన్న భావాన్ని తిరిగి వెలిబుచ్చారు. "ఉభయ పక్షాలు ఎడతెగకుండా కృషి చేసినట్లయితే, చరిత్ర పరిష్కరించకుండా విడిచిపెట్టిన సరిహద్దు సమస్యకు ధర్మబద్ధమైన పరిష్కారం తప్పక కుదరగలదని నా గట్టి నమ్మకం" అని గూడా ఆయన చెప్పారు.

శ్రీ చౌఎన్‌లాయ్ చెప్పిన మాటలను ఎంతవరకు అనుసరించటమైంది? "సరిహద్దు ప్రాంతాలలో వివాదాలను రాకుండా చేస్తామన్న" వాగ్దానాన్ని ఎంతవరకు పాటించారు? అన్నప్రశ్నకు సమాధానం విచారించవలసివున్నది. ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతంలో భారత భూభాగంలో ఐదుమైళ్ల లోపలగా వున్న టక్సాంగ్‌గోంపాలోకి చైనీయుల బృందం పెద్దది ఒకటి 1960 జూన్ 3 న ప్రవేశించింది. టిబెట్ నుంచి వచ్చే విమానాలు ఆ యేడు మార్చి నెలనుంచి 52 సార్లు భారత దేశ వాయుప్రాంతాన్ని అతిక్రమించాయని ఆగస్టు 22న భారతదేశం తెలిపింది. ఒక నెల తర్వాత (సెప్టెంబరు 22) సాయుధ పాణులైన చైనా పెట్రోల్స్ (గస్తీతిరిగేవారు) జెలెపులాకు దగ్గరగా సిక్కింలో ప్రవేశించారు. అక్టోబరు 13 న చైనీయుల బృందం ఒకటి ఆయుధాలను పట్టుకొని పశ్చిమ విభాగంలోని హాట్ స్ప్రింగ్స్ పరిసర ప్రాంతాలలోకి వెళ్ళింది.

1961 లో ఐదుసార్లు ప్రవేశం

ఆ మరుసటి సంవత్సరం (1961) అంతా గూడా చైనావారు భారత దేశ సరిహద్దువద్ద ఆపకుండా చురుగ్గా పనిచేస్తూ నేవచ్చారు. ఏప్రిల్ 20 న చైనా ఉద్యోగులు జెలెప్‌లాకు దగ్గరగా తిరిగి సిక్కింలోకి ప్రవేశించారు. మేలో చైనా సిబ్బంది పశ్చిమ విభాగంలో చుసూల్‌కు దగ్గరగా భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చింది. ఆతర్వాత రెండు నెలలకు (జులైలో నేఫా ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతం) తాలూకు కమెంగ్ సరిహద్దు విభాగంలోకి ఛమోకర్‌పోలాకు దాదాపు ఒక మైలు పశ్చిమంగా భారత సరిహద్దు తూర్పు విభాగంలోకి చైనా పెట్రోల్స్

మార్కెటింగ్ సంస్థలను పటిష్ఠం చేసే పద్ధతులు

— శ్రీ జి. రంగయ్య

మన దేశనాయకులు దేశ సాంఘిక ఆర్థిక రంగాలలో పురోభివృద్ధి చెందుటకై పంచవర్షపు ప్రణాళికలు ఏర్పాటు చేసి సోషలిస్టు సమాజ స్థాపనకు సహకారోద్యమమే శరణ్యమని భావించిరి. ద్వితీయ ప్రణాళికయందు గ్రామీణార్థిక పరిశీలన సంఘం చేసిన సిఫార్సులను పురస్కరించుకొని విశాల సహకార సంఘముల స్థాపనకు ప్రాముఖ్యత ఇవ్వబడి ప్రణాళిక మొదటి మూడు సంవత్సరములపాటు విశాల సహకార పరపతి సంఘాలు విరివిగా రాష్ట్రమంతటా స్థాపింపబడినవి. ప్రణాళికలు రూపొందించు జాతీయాభివృద్ధి మండలి గత కొలది సంవత్సరముల పరపతి సహకారోద్యమము విశాల సహకార పరపతి సంఘముల అభివృద్ధిని సమీక్షిస్తూ విశాల సహకార పరపతి సంఘ విస్తీర్ణములోనున్న జనాభా సంఖ్య (5000) మించకుండా నాలుగు అయిదు మైళ్ల విస్తీర్ణములోని గ్రామ సభ్యుల సమన్వయం లేకపోవుట, ఇతర అనేక కారణముల వలన సత్ఫలితములు పొందకపోవుట అట్టి సంఘాలను ప్రోత్సహింపక (750) జనాభా కలిగిన గ్రామానికి సేవా సహకార సంఘ స్థాపనకై జాతీయాభివృద్ధి మండలి సిఫార్సుచేసి 1958 సంవత్సరము నుండి ఈ సంఘముల స్థాపనకు అంచనాలు వేయబడి కొత్త సంఘములను సేవా సహకార సంఘములుగాను, వ్యవసాయ పరపతి సంఘాలను సేవా సహకార సంఘములుగా నియమావళి మార్పు చేయుటకు ఉత్తర్వులు జారీ చేయబడినవి.

విశాల పరపతి సంఘములు తృప్తిగా నడవని చో ఆసంఘ సభ్యులు సంఘ విభజనకు కోరిన యెడల ఆయా గ్రామాలకు సేవా సహకార సంఘాలను నమోదు చేయవచ్చునని ఉత్తర్వులో స్పష్టీకరణ చేయబడినది.

సేవా సహకార సంఘముల ఉద్దేశ్యములు చాల సవిస్తరముగా నున్నప్పటికి కేవలం పరపతి సౌకర్యములు మాత్రం చేయబడుచున్నవి. సేవా సహకారసంఘము (సకలార్థ సహకార సంఘము) ల స్థాపన సుమారు ఆయిదు సంవత్సరములు గడచినప్పటికి కొన్ని పరపతి సంఘాల నియమానళి మార్పు జరగలేదు, మార్పు చేయబడిన సంఘాలు పరపతేతర సౌకర్యములు కలుగజేయకపోవుట కేవలము కొద్ది సంఘాలు ఎరువులు సరఫరా చేయటంవలన ఈ సంఘాలు వ్యవసాయదారుల పూర్తి అవసరములు తీర్చలేకపోవుచున్నవి.

అనగా వ్యవసాయమునకు కావలసిన పెట్టుబడి లభించడంలేదు, కాని ప్రభుత్వ లెక్కల అంచనా ప్రకారము ఒక ఎకరా వరి పొలమునకు రు, (100)లు మించి పెట్టుబడి అనవసరమని ఇది కేవలము వ్యవసాయము కొరకు ఇవ్వబడుచున్నదని చెప్పబడుచున్నది. ఈ ఋణం ఎలాంటి బాకీలు లేని రైతు, తన స్థితిగతులు సుమారుగానున్న వానికి "పాలలో చల్లతోడు వేసినట్లు" రైతుకు అంత లాభసాటిది. ఈలాంటి రైతులు మనగ్రామాలలో నున్నచో వేళ్ళతో లెక్కపెట్టవచ్చును, సభ్యులు సంఘమునందు చేరునప్పుడు ఎలాంటి పావుకారు ఋణములు లేనట్టుగా పట్టికలు వ్రాస్తేనే అప్పు దొరకగలదనే వుద్దేశ్యముతో ఏసభ్యుడు కూడ పావుకారు ఋణములు లేనట్టు వ్రాయబడుచున్నది. యదార్థముగా అతని స్థితి కడు దుర్భరముగా ఉండి కుటుంబ ఖర్చులు, వ్యవసాయ అవసరములు ఎలా పూర్తి చేసుకోగలడు.

సంఘమునుండి లభింపబడుచున్న అల్ప పాత బాకీలకు, కుటుంబ ఖర్చులకు విధిలేక ఉపయోగించుట వలన పాత పద్ధతి ప్రకారము వ్యవసాయము చేస్తూ సరియైన పెట్టుబడి పెట్టక అధికోత్పత్తి చేయజాలకున్నాడు. ఒక సంవత్సరపు అప్పుల వసూళ్ళ తరణముతోనే మార్కెటులో ధర లేకపోవుట, రైతుకు పంట అందక పోవుట, మరియు పంట పండక పోవుటవలన తిరిగి పావుకారువద్దకు వెళ్ళి అధిక వడ్డీపై ఋణం తెచ్చి సంఘాలకు అప్పులు చెల్లించడం అత్యధిక సంఖ్యగల సంఘాల సభ్యులు పడుచున్న బాధలు. సంఘం ఋణము సేకరించుటలో తిరిగి చెల్లించు పద్ధతి యందు తగిన మార్పులు జరగనిచో సంఘాలు అభివృద్ధిచెందుట దుర్లభము.

రైతుల ఆర్థిక పరిస్థితి

ప్రణాళికలో సహకార సంఘాల స్థాపన మరియు నడుపబడుచున్న సంఘములను పటిష్ట వంతము చేయుటకు ప్రభుత్వము అవిరళ కృషి సలుపుచున్నది. జిల్లాకు స్థాయిలోని సహకార విస్తర్ణాధికారులు సంఘాలలో సభ్యులుగా చేరుమని కోరగా అనుకున్న లక్ష్యాన్ని సాధించలేకపోవుచున్నారు. దీనికి ముఖ్యమైన కారణము సభ్యుల భూములు సంఘమునకు తాకట్టుపెట్టి కావలసినంత ఋణము లభించక పోవుట చే సంఘములో తాకట్టుపెట్టినందుకుగాను పావుకారు అప్పు ఇవ్వకపోవుట సకాలమున చెల్లించని యెడల భూములు జప్తు చేయబడునను ఉద్దేశ్యము వాళ్ళలో అంకురించి పోయినది. పావుకారు వద్ద ఋణములు తీసుకొని చెల్లించని యెడల భూములు జప్తు చేయరా? అని ఉద్యోగులు పళ్ళించగా పావుకారు కావలసిన వ్యవధి ఇస్తూన్నారని వారి ఉద్దేశ్యము. దీని వలన కలుగు నష్టములు చెప్పినప్పటికి వాళ్ళ మనస్సులను మార్చటం బహు కష్టము.

దీనికితోడు గ్రామాలలో సంఘ నిరోధకులు లేకపోలేదు, సేవా సహకార సంఘ నియమావళిలో గ్రామ ప్రజానీకానికి కావలసిన్న సౌకర్యములు నెరవేర్చుటకు తగు ఉద్దేశ్యములు కలిగి, సంఘం స్వయం పోషకం లేకపోవుట, ప్రభుత్వ సత్వర ఆర్థిక సహాయము లభించనందున రైతు ఆర్థిక పరిస్థితి అనుకున్న ప్రకారము మెరుగుపడడంలేదు. ఈస్థితిలో వ్యవసాయ కూలీలు, పారిశ్రామికులకు కూడ ప్రయోజనము లేదు,

పంచాయితీ రాజ్య స్థాపన లక్ష్యం

వ్యవసాయ అధికోత్పత్తి గురించి దేశనాయకులు మొదలుకొని గ్రామ సేవకుల వరకు దీని ప్రచారము ప్రయోగాత్మకముగా సమావేశముల ద్వారా విరివిగా జరుపబడుచున్నది. అనుకున్న ఫలితములు సాధించకపోవుటకు చాల కారణములు లేకపోలేదు. ఈనాడు నవీన వ్యవసాయ పద్ధతి అంటే మేలు రకపు విత్తనాలు వాడటం, విత్తనాలు భద్రపరచుటలో జాగ్రత్త తీసుకొనుట, ఎరువులు వాడుట, చీడపురుగు మందులు చల్లుట, సకాలమున నీరు అందించుట, నవీన యంత్ర పరికరములు ఉపయోగించుట వలన ఉత్పత్తిని ద్విగుణీకృతము చేయవచ్చునని మన విశ్వాసము మన రైతుకు విజ్ఞానము లేకపోవుట, సకాలములో వ్యవసాయ పరికరములు లభించకపోవుట మనము ఆశించిన ఫలితములు సాధించలేకపోవుచున్నాము. అంతమాత్రాన ప్రభుత్వము ఏమరుపాటు చేయక ప్రణాళికాబద్ధకముగా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చునను ధ్యేయంతో ప్రణాళికలు అమలు పరుస్తూన్నాము.

ప్రణాళికలు అమలు పరుచుటయందు ప్రజల సహకారం, చొరవ లేనిది ఏ కార్యక్రమమూ నెరవేర్చలేమనే నిర్ధారణకు ప్రభుత్వము రావడం జరిగినది. ప్రజల సహకారం చొరవ ఆనుమడించుటకై వారలపై బాధ్యతపెట్టినచో కొంత వరకు అన్ని రంగాలలో మంచిపని వేయవచ్చుననే తలంపు ఫలితమే పంచాయితీ రాజ్య స్థాపన లక్ష్యం, ఈ పంచాయతి సమితులు ఆయా గ్రామాలలోని ప్రజల సాంఘిక, ఆర్థిక వ్యవసాయక పురోభివృద్ధికి తోడ్పడును. మానవుడు ఆర్థికాభివృద్ధి చెందవలెనంటే వ్యవసాయమే ముఖ్యవృత్తి అయిన మన భారత దేశములో వ్యవసాయాభివృద్ధి చెందాలి.

ఇట్టి వ్యవసాయ వస్తువులు సరఫరా చేయబడునను ఉద్దేశ్యంకల సేవా సహకార సంఘములు నెరవేర్చవలెననే లక్ష్యాన్ని సఫలీకృతము చేయుటకై ప్రభుత్వము ఆర్థిక సహాయం చేయాలంటే ఎంతో ధనము కావలసిఉండును, మనకు లభించుచున్న ధనం అవకాశమున్న పద్ధతులను మార్పు చేసిన వీటి లక్ష్యాన్ని సాధించవచ్చును.

అధికార వికేంద్రీకరణకు పూర్వయము మరియు ప్రస్తుతము జిల్లాకులయందు సహకార సంస్థల పాత్ర గురించి ఆలోచించినప్పుడు సర్వ సాధారణముగా జిల్లాకులలో ఉండే సేవా సహకార సంఘాలు, చిన్న తరహా పారిశ్రామిక సంఘాలను పరిశీలించినచో సేవా సహకార సంఘమునకు లభించు ఒక సంవత్సరపు అప్పుమరియు మూడు సంవత్సరముల అప్పులు కేంద్ర సహకార బ్యాంకులనుండి లభించుచున్నవి, రిజర్వు బ్యాంకునుండి కేంద్ర బ్యాంకులకు మధ్యకాలపు ఋణము లభించనందున రైతునకు ప్రయోజనకారిగాలేదు.

ఈనాడు రైతుకు వ్యవసాయం కొరకు ముఖ్యముగా ఎరువులు, మంచి విత్తనములు, యంత్ర పరికరములు ఎంతైనా అవసరము, వీటిని వివిధ సంస్థలనుండి పంపణీ చేయబడుచున్నవి. ఎరువుల పంపిణీ విషయము ఆలోచించగా జిల్లా సహకార మార్కెటింగు సంఘాలున్నచోట తాలూకా మార్కెటింగ్ సంఘాలద్వారా లేక సేవా సహకార సంఘములకు నేరుగా పంపిణీ చేయబడుచున్నది.

ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారము ప్రతి గ్రామ సేవకుని సర్కిల్‌లోని ఒక గ్రామము ఎరువులు సరఫరాచేయుటకు ఎన్నికయిన సేవా సహకార సంఘముద్వారా పంపిణీ చేయుటకు నిర్ణయించబడినది. తరుచుగా గ్రామ సేవకుని సర్కిల్‌లోని సంఘ ఆర్థిక స్థోమతలేని కారణమున ఎరువుల పంపిణీకి ఇబ్బందులకు గురి అగుచున్నారు, కొన్ని జిల్లాకులలో ఏ సంఘం ఎరువుల పంపిణీకి సిద్ధంగానున్న ఆ సంఘాలకు జిల్లాకులైసెన్సులు ఇప్పించుటకు సిఫార్సు చేయుచున్నది.

ఈ సంఘాలద్వారా కాక జిల్లాకు స్థాయిన వ్యవసాయ శాఖ విస్తరణాధికారి ఎరువులు, మంచి విత్తనములు, నవీన వ్యవసాయ పరికరములు చీడపురుగు మందులు సరఫరా చేయబడుచున్నవి. ప్రజలకు తూహాలముగా జిల్లాకు ముఖ్యకార్యస్థానమునకు వచ్చి తీసుకవెళ్ళటం కష్టతరమని భావించడం వలన ఎక్కువ వినియోగం జరగడంలేదు. వీటిని ఆకర్షించక పోవుటకు కారణములు ముఖ్యముగా రైతు ఉద్దేశ్యము మార్పు వచ్చుటకు తగుకృషి లేకపోవుట, సులభ పంపిణీ పద్ధతి లేని కారణమున వ్యవసాయంలో తగిన మార్పులు అనుకున్న ఫలితములు సాధించలేకపోవుచున్నారు.

జిల్లా మార్కెటింగు సంస్థలు లేనిచోట ఎరువులు పంపిణీ చేవలము జిల్లాకు స్థాయిన పంపిణీ జరుపబడుచున్నది. దీని వలన కలుగు సాధక బాధలు చెప్ప నవసరము లేదు. జిల్లాకులోని నలుబయి గ్రామాలకు ఎరువుల పంపిణీ జిల్లాకు గోదాం నుండి పంపిణీ జరుగుటలో కలుగు ఇబ్బందులు అందరు గుర్తు ఎరిగినవే.

సహకార సంఘాల అనుచిత పాత్ర

ప్రస్తుతము జిల్లాకులలో సహకారసంఘాల పాత్ర ఏమాత్రం సముచితముగా లేదు, పైన వివరించిన విధముగా స్వల్ప, మధ్యకాలపు ఋణములు, ఎరువులు సహకార సంస్థల ద్వారా లభించునప్పుడు జిల్లాకు వలన సహకార సంఘములకు గలిగిన ప్రయోజనం ఏమిటి? జిల్లాకునందు సహకార సంస్థలకు జిల్లాకు బడ్జెటులో ఏమాత్రం ధనం కేటాయించకపోవుట ప్రభుత్వము దీనిని పునరాలోచించవలసినదిగా కోరడమైనది. కనీసం జిల్లాకుల నిధులనుండి జిల్లాకు సంఘ సమావేశములకు, సహకార సప్తాహములకు కుంటుబడిన సంఘముల పునరుద్ధరణకు తగినంత ధనం బడ్జెటులో కేటాయించుటకై సహకార వాదులు ఆలోచించవలసిన తరుణము ఆసన్నమైనది. దీనివలన జిల్లాకు అధికార అనధికారులకు సంఘములపై అజమాయిషి కలగటానికి అవకాశము కలదు. తరచుగా జిల్లాకు స్టాండింగు కమిటీ జనరల్ బాడీ సమావేశములలో సహకార సంస్థలకు సంబంధించిన విషయములు ఎజండాలో కనిపించకపోవుట, దానికి సంబంధము లేకపోవుటయే కారణమని చెప్పవచ్చును. ఒకవేళ ఏదైనా విషయము ఎజండాలో చేర్చిన సభ్యులు చేర్పించుటను విషయమును తప్పుమిగతా విషయాలు ఈ సమావేశములలో చర్చించనట్లు విశదమగుచున్నది. కావున పంచాయతి రాజ్యములో సహకార సంస్థల పురోభివృద్ధికి సమన్వయం ఎంతైనా అవసరం.

సహకార సంఘాలను పటిష్ఠం చేయాలట

పంచాయతి సమితిలలో సహకారసంస్థల పాత్ర ఎలా ఉండాలో ఆలోచించుదాము. ఈ సూచనలు కేవలము నేనువ్యక్తిగతముగాగాక ఇదివరకే ప్రభుతృదృష్టికి తీసుకరావటం జరిగినది. వ్యవసాయోత్పత్తి ఎక్కువ జరుగుటకు సేవా సహకార సంఘములు పటిష్ఠవంతమగుటకు కొన్ని విషయములు పరిశీలిస్తాం. జిల్లాకు ద్వారా పంపిణీ చేయబడుచున్న రసాయనిక ఎరువులు, మేలు రకపు విత్తనములు, చీడపురుగు మందులు, జిల్లాకు గ్రామాలవారిగా సంఘాలకు అరువు ఇవ్వటం, తకావి ఋణములు జిల్లాకు గ్రామాల నిష్పత్తి ప్రకారము కేటాయించి సంఘములద్వారా అప్పు ఇచ్చినచో రైతుకు వ్యవసాయ వస్తువులు అందుబాటులో ఉండి, ఎక్కువ వాడకం జరుగును. తకావి రుణములవసూళ్ళు సంఘముపై బాధ్యత పెట్టిన యెడల ఈనాడు వ్యక్తిగతముగా ఇవ్వబడుచున్న రుణము ఋణసంఘముద్వారా వసూలు సులభమగును. ఈ పద్ధతి వలన ప్రభుత్వమునకు ఆర్థిక సహాయము లేకయే వ్యవసాయదారునకు ఎంతో లాభము చేకూరును.

ప్రభుత్వము నుండి తగినంత ఆర్థిక సహాయం లభించునంతవరకు రిజర్వు బ్యాంకునుండి లభింపబడుచున్న ఋణములు భూమిపిలువపై వ్యక్తిగత ఋణపరిమితి నిర్ణయించి భవిష్యత్తులో ఋణము ఏకమొత్తముగా మూడు భాగములు 1) నగదు 2) వస్తువు 3) క్యాష్ క్రెడిట్ రూపేణా మంజూరు చేసినచో రైతు కేవలము సహకార సంస్థపై ఆధారపడి తన జీవితం సునాయాసంగా ఇబ్బందులు లేకుండా గడపవచ్చును. రైతుకు రుణము ఇచ్చుటలో ఎంత సౌకర్యములు కలుగజేయబడినవో అంతకు రెట్టింపు సౌకర్యములు రుణములు వసూలు చేయుటలో జాగ్రత్త అవసరం లేనిచో రైతు యథాస్థితిలో ఉండగలడు.

సాధారణముగా రైతు రుణము చెల్లించుటలో తనకు పండిన పంట మార్కెటింగ్ సంఘమునకు అమ్మిగాని, లేక ధాన్యంనిలువ హామీపై రుణము చెల్లించుట ద్వారా రైతు పంటకు సరసమైన ధర రాబట్టుటకు వీలగును. ఈ సందర్భములో మార్కెటింగు సంస్థలు పటిష్ఠవంతం చేయటం ఎంతైనా అవసరము. పైపద్ధతులు సత్వరముగా ఆలోచించి అమలు చేసినచో తగిన ఆశించిన ఫలితములు పొందవచ్చును,

ఈసంస్థల నిర్వహణ బాధ్యత కేవలము అనధికారులపై ఆధారపడి ఉన్నది, కావున "ఇల్లు కట్టునప్పుడు పునాది ఎంతఅవసరమో" అనధికారులకు తగిన సహకార తర్ఫీదు లేనిది ప్రయోజనము ఉండదు. ఈ తర్ఫీదు కార్యక్రమాలు ప్రాంతీయ తేడ జిల్లా సాయిలలో శిక్షణ కళాశాలల ఏర్పాటు చాల అవసరము. సహకారోద్యమ ప్రచారము విస్తృతము చేసినాడే ప్రజలు ఎక్కువ ఆకర్షించి ఉద్యమాన్ని జయప్రదం చేయుటకు అవకాశము కలదు.

గగనవిహారిబైకోవ్‌స్కీ మధురానుభూతులు

వెలెరీ బైకోవ్‌స్కీ భూమి చుట్టూ పర్యటించిన అయిదవ సోవియట్ రోదసీ నౌకా చోదకుడు ప్రపంచంలో మొట్టమొదట యూరీగగారిన్ రోదసియాత్ర జరిపిన 23 మాసాల తరవాత యీ యాత్ర జరిగింది.

సోవియట్ రోదసీయాత్రికులు భూమిచుట్టూ 130 పరిభ్రమణలు జరపగా (వాటిలో సగానికి పైగా మేజర్ ఆండ్రియన్‌నికొలయేవ్ జరిపినవి) బైకోవ్‌స్కీ తొలి పరిభ్రమణ 131 వది.

సోవియట్ రోదసీనౌకల బరువు అమెరికన్ రోదసీయాత్రికులు పయనించినకేప్‌స్యూల్స్‌కంటే కనీసం మూడింతలు ఎక్కువ. సోవియట్ రోదసీ నౌకలను ఎగురవేసిన రాకెట్ ఇంజన్ల శక్తికూడా అమెరికన్ రోదసీనౌకలను ఎగురవేసిన రాకెట్ల శక్తికంటె అనేక రెట్లు అధికం.

5వ రోదసీయాత్రికునితో ఇంటర్వ్యూ

"ఓస్టోక్-5" రోదసీనౌక చోదకుడు లెఫ్టినెంట్ కలనల్ వెలెరీ బైకోవ్‌స్కీ రోదసీ యాత్రికులలో త్వరలోనే ఆదరణ చూరగొన్నారు. ఆయన రోదసీయాత్రికుల పరీక్షలన్నీ జయప్రదంగా గడచేరు.

అయితే తాను స్కూలులో చదువుకునేటప్పుడు నౌకా నిర్మాతగా తయారు కావాలని కలలు కన్నానని టాస్ విలేఖరితో మాట్లాడుతూ అన్నారాయన.

వెలెరీ బైకోవ్‌స్కీ మాస్కోకు సమీపం పాప్‌లోవ్‌బాసాద్‌లో జన్మించారు. ఏడోఏట స్కూలులో చేరారు. ఆ రోజుల్లో ఒక వైమానికుడు తన క్లాసుకువచ్చి ఆయన విమానయాత్రల గురించి చెప్పినప్పుడు తానుకూడా వైమానికుడుగా అవాలని నిశ్చయించుకున్నాడు.

విమానాన్ని నడపడంలో ఆయనకు మొట్టమొదటి శిక్షణ గరిపిన వారు మిత్రులోకో.

వైమానిక క్లబ్బులో కొంతకాలమున్నాక బైకోవ్‌స్కీ వైమానికదళ పాఠశాలలో చేరారు. ఆయన ప్రసిద్ధ శిక్షకుడు గొలుబోవ్‌వద్ద శిక్షణ పొందారు.

ఆయనున్న యూనిట్ నుండి రోదసీనౌకా చోదకులను ఎంచినప్పుడు బైకోవ్‌స్కీ అందరికంటే ముందుకు వచ్చారు, బైకోవ్‌స్కీ ఎంపికయారు. "అప్పుడు నేను ఆనందంతో ఉప్పొంగిపోయాను. కాని ముక్కుందు ఎంత కష్టమైన పని సాధించవలసివున్నదో నేను గుర్తించే వున్నాను" అన్నాడు బైకోవ్‌స్కీ.

× × ×

తల్లితండ్రుల ఆనందం

వెలెరీ బైకోవ్‌స్కీ సద్గుణసంపన్నుడనీ, ధైర్యశాలి అనీ అతని తల్లి తండ్రులూ, సహోద్యోగులు టాస్ విలేఖరితో చెప్పేరు.

బైకోవ్‌స్కీ తల్లితండ్రులు నివసిస్తున్న ఇంటి ముందు చాల జనం మూగేరు, చాలా కోలాహలంగా వుంది.

రోదసీయాత్రికుని తండ్రి ఫ్యాడర్ బైకోవ్‌స్కీ వచ్చిన వారందరినీ లోపలికి ఆహ్వానిస్తున్నారు.

వృద్ధురాలైన తల్లి టెలిఫోన్‌లో అందరికీ సమాధానాలు చెబుతూంది. ఆమె ఆనందంతో చిరునవ్వు నవ్వుతూంది. "వెలెరీ సుఖంగా హాయిగా వున్నాడని విన్నప్పుడు మేము కౌగలించుకుని ఆనందంతో కన్నీళ్లు తుడుచుకున్నాము" అన్నారు తండ్రి,

"మా అబ్బాయి నావికుడు కావాలని మేమనుకున్నాము కాని వాడు సాహసోపేతమైన వృత్తి అంటేనే ఇష్టపడ్డాడు" అన్నాడాయన తన కుమారుని గూర్చి.

"మా వాడు ఇంజినీరు అయితే బాగుండునని అనుకున్నాను. కాని వాడు పైలట్ అవుదామనుకున్నప్పుడు నేనడ్డు చెప్పలేదు" అంది తల్లి.

అంతరిక్షయాత్ర జరుపుతున్న తమ కుమారుని క్షేమాన్ని గురించి కలవరపాటుతో అతని విజయానికి ఆనందోద్వేగంతో వారు మాటిగ మాటికి టెలివిజన్ తెరవేపు చూస్తున్నారు, వెలెరీ బైకోవ్‌స్కీ సహోద్యోగులూ, మిత్రులూకూడ ఆ గదిలో ఉన్నారు.

"వెలెరీ చాల గుణవంతుడు. ధైర్యశాలి. అందుకనే యువ కమ్యూనిస్టులీగు కార్యకర్త అయాడు. ఈ రోదసీయాత్ర అయిన తరువాత కమ్యూనిస్టు పార్టీలో చేరాలనే కోరిక ఆయనకు గాఢంగా వుంది" అని ఒక సహోద్యోగి అన్నారు.

రోదసీయాత్రికుడు భూమి చుట్టూ మూడవసారి తిరిగిన తరువాత తల్లి తండ్రులు ఆయన భార్య వాలెంటీనావద్దకు కారులో వెళ్లేరు.

శస్త్రచికిత్సా శిక్షణను సులభంచేసే టెలివిజన్ కెమేరా

లండన్, జూన్ 19

శస్త్రచికిత్సా శిక్షణ పరికరముగా ఉపయోగపడే మార్కోని కలర్ టెలివిజన్ కెమేరాకు చెమ్స్‌ఫర్డులోని సెయింట్ జాన్ ఆస్పత్రిలో శస్త్రచికిత్సా నిపుణులు కొందరికోసం ఇటీవల ప్రదర్శించినారు.

శస్త్రచికిత్సా మందిరములలో ఒకదానిలో అమర్చినారు. చేరువలోని గదిలో 12అడుగుల పొడవూ, 9అడుగుల ఎత్తు తెరపై శస్త్రచికిత్సలను వివరంగా ప్రేక్షకులు చూడగలిగినారు.

శస్త్రచికిత్స జరిగే బల్లపై కెమేరాను అమర్చి దూరంనుంచి కంట్రోల్ చేయవచ్చు. శస్త్రచికిత్సా మందిరంలో ఉండే మూమూలు వెలుతురుచాలు ఈ కెమేరా పని చెయడానికి నాలుగు కటకములు ఉంటవి.

వాటిలో ఉపయోగపడే కటకము సహాయంతో శస్త్రచికిత్సలో ఏపనైనా స్పష్టంగా ప్రదర్శించవచ్చు.

చాలామంది చూడటానికి వీలుగా మైక్రోస్కోప్‌ల వంటి వాటిని కూడా అమర్చవచ్చు ఈ కెమేరాకు

పెద్ద తెరలపై బొమ్మలను రంగులలో ప్రసారం చెయ్యడానికి ఉపయోగపడే పెద్ద ప్రొజెక్టర్ ఉన్నది.

నేపాల్‌లో జనరల్ చౌదరి

భారత దేశము- నేపాల్‌ల మధ్య స్నేహ సంబంధాలు సన్నిహితమైనవి. చారిత్రాత్మకమైనవి. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయం మత సంబంధాలతో యీ రెండు దేశాలు ముడిపడివున్నందున యివి మరీ సన్నిహితంలోకి రాగలిగాయి.

భూసైన్యాధిపతిజనరల్ జె ఎన్. చౌదరీ సతీసమేతులై జూన్ 4 నుంచి ఆరురోజులపాటు నేపాల్‌లో పర్యటించినపుడు ఆయనకు ఆదరాభిమానాలతో స్వాగతము యివ్వబడింది. ఉభయదేశాలమధ్యనున్న శాశ్వత స్నేహం, సుహృద్భావాలకు యిది చిహ్నం.

రాయల్ నేపాలీస్ సైన్యంలో జనరల్ గౌరవ రాంకును యిచ్చి, ఒక ఖడ్గాన్ని బహూకరించి నేపాల్ ప్రభుత్వపు భూసైన్యాధిపతిని గౌరవించారు, రాయల్ నేపాలీస్ సైన్యంలో అన్ని రాంకులలోనివారి తరపున భారతసైన్యంలోని అన్ని రాంకులలోని వారికొరకు రాయల్ నేపాలీస్ సైన్యం కమాండర్-ఇన్-ఛీఫ్ జనరల్ సీర్ షంషేర్‌జంగ్ బహదూర్ రాణా, గొప్పగా అలంకరించిన ఖుక్రీ ఒకదాన్ని (నేపాల్ జాతీయ ఖడ్గం) బహూకరించారు.

ఉభయులకు ఒకరిమీద మరొకరికివున్న గౌరవం, ఆదరాభిమానాలకు చిహ్నంగా జనరల్ చౌదరీ రజత అశోకస్తంభాన్ని భారత సైన్యములోని అన్ని రాంకులలోని వారి తరపున రాయల్ నేపాలీ సైన్యములో అన్నిరాంకులలోని వారికి గాను బహూకరించారు,

అంతేగాక జనరల్ చౌదరీ భారత దేశములోని ఆర్డ్నెన్స్ ఫ్యాక్టరీలు తయారుచేసిన ఒక మరతుపాకిని, ఒక తేలిక రకపు ఆటోమాటిక్ రైఫిల్‌ను గూడా జనరల్ సీర్ షంషేర్‌కు బహూకరించారు. జనరల్ చౌదరి రాయల్ నేపాలీస్ సైన్యం ఆఫీసర్లకు ఉపన్యసించారు. ఆ సైన్యానికిచెందిన కొన్ని యూనిట్లను దర్శించారు. సైనికులకుశిక్షణ యిస్తుండగా చూశారు.

భారతసైన్యం నుంచి రిటైరైన గోర్ఖా సైనికులకు పింఛనుయిచ్చే నిమిత్తం భారతప్రభుత్వం నేపాల్‌లో ఏర్పాటుచేసిన పింఛనుపంపిణీ కేంద్రాలు మూడింటిలోను పోఖ్రాలోవున్న దాన్ని జనరల్ చౌదరీ దర్శించారు. ఆయన ఈకేంద్రాన్ని దర్శించటానికి ప్రత్యేక ప్రాముఖ్యముంది. జనరల్ చౌదరీ పంటకోత కాలములో వెళ్ళినప్పటికీ భూసైన్యాధిపతిని దర్శించటానికిగాను మాజీ సైనికుల సమ్మేళనానికిపందలాది మాజీ సైనికులు హాజరయ్యారు అలాహాజరైన వారిలో జెమదార్ అహసోర్ గురంగ్ ఒకరు.

ఈయన 1878 లో జన్మించాడు 1899 లో 1/5 గోర్ఖా రైఫిల్స్‌లో ప్రవేశించాడు. ఈ శతాబ్దంలో మొదటి రెండు సంవత్సరాలు, ఆ తర్వాత ప్రథమ ప్రపంచ సంగ్రామములో మైనాలో సేవచేశాడు. 1920 లో ఈయన భారత సైన్యం నుంచి రిటైరయ్యాడు.

ఈ సమ్మేళనంలో పూర్వస్మృతులు నెమరువేసుకోటం, పాత పరిచితులను తిరిగి కలుసుకోటము జరిగింది. అద్భుతమైన ధైర్యసాహసాలను ప్రదర్శించి గోర్ఖా సైనికులకు ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన ఈ యోధులను ఉత్సాహపరుస్తూ, జనరల్ చౌదరీ మాట్లాడారు,

సీతాకోకచిలుకల వలస

బెర్లిన్, జూన్ 20

కొన్ని పక్షిజాతులవలె సీతాకోకచిలుకలు గూడా ప్రపంచంలో ఒక చోటినుండి మరొక చోటికి వలస పోతాయా అనే విషయంపై పశ్చిమ జర్మనీ శాస్త్రజ్ఞుడు ఒకాయన పరిశోధనలు చేస్తున్నారు. ఆరు రోజుల్లో యాభై మైళ్లు ప్రయాణంచేసి వాటిని ఆయన గుర్తుపట్టాడు. వీటిలో ఒక తరగతి, కూరగాయల తోటలకు విపరీతమైన నష్టాన్ని కల్గిస్తాయి. అయితే దినదినాభివృద్ధికి శాస్త్రవిజ్ఞానం, వ్యవసాయదారులకు ఈ అరిష్టాలనుండి అభయమిచ్చింది.

సీతాకోకచిలుకలు పువ్వునుండి పువ్వుకు పరుగెత్తుతూ, మధువును గ్రోలి, గ్రీష్మమంతా హాయిగా స్వేచ్ఛగా జీవిస్తూ, కనుల విందుచేకూరుస్తాయి. కానిపాపం, వాటిఆయుస్సు స్వల్పం. ప్రకృతిమాత ముద్దుబిడ్డలైన ఈ సీతాకోకచిలుకలను గురించిన రహస్యాలను పరిశోధించి లోకానికి వెల్లడిచేయటానికి ప్రసిద్ధ జాన్ పరిశోధకుడు డాక్టర్ హ్యూబర్‌రోర్ పూనుకున్నారు. కొన్ని పక్షి జాతులవలె ఇవి ప్రదేశం నుండి ప్రదేశానికి వలసపోతాయా అనే విషయమై ప్రయోగాలు చేస్తున్న ఆయన, అరవై వేల రకరకాల, రంగురంగుల సీతాకోకచిలుకలను పెంచుతున్నాడు. సుకుమారమైన వాటి రెక్కలపై ఉల్లిపొరవంటి అల్యూమినియమ్‌తో మార్కువేసి వదులుతాడు. ఎండలో ఈ అల్యూమినియమ్ పొర తళుకుతళుకుమని మెరవటంవలనను అవి తమ ప్రయోగానికి ఉపయోగించినవని గుర్తుపట్టటం సులభమవుతుంది.

కాని వీటిలో రెండు శాతము మాత్రమే దక్కుతాయి. తక్కినవి, పశువులు, సాలీళ్ల పొట్టల్లోకి, సీతాకోకచిలుకల అభిమానుల నిధుల్లోకి వెళ్ళిపోతాయి. వింతైన సీతాకోకచిలుకలను పట్టుకొని, ఎక్కువ వెలకు అభిమానులకు విక్రయించే అమ్మకందారులు ఎప్పుడూ సీతాకోకచిలుకల కోసం వేట జరుపుతూంటారు.

ఈ సీతాకోకచిలుకలు ఆరు రోజుల ఈ స్వల్ప వ్యవధిలో, యాభై మైళ్లు ఎగిరి వెళ్లగలిగాయని, డాక్టర్ రోర్ కనుగొన్నాడు. వీటి రహస్యాలన్నింటిని లోకానికి వెల్లడించటానికై ఆయన ఎన్నెన్నో ప్రయోగాలు, పరిశోధనలు చేస్తున్నారు.

ఈ సీతాకోకచిలుకల్లో ఒక తరగతి కాజేజీ పంటను పూర్తిగా నాశనం చేస్తుంది. దీనివలన పశ్చిమ జర్మనీలోని వ్యవసాయదార్లకు ప్రతి యేడూ ఎన్నోవేల జర్మన్ మార్కుల నష్టం సంభవిస్తుంది. నగరంలోని సీతాకోకచిలుక అభిమానులను వాటిని రసహృదయంతో, కళాపిపాసులుగా ప్రేమిస్తారు. కాని వ్యవసాయదారులకు మాత్రం అది భూతభేతాళాల్లాగా కన్పిస్తాయి. అయినా నవీన శాస్త్రవిజ్ఞానం వ్యవసాయదారుని ఈ పీడ నుండి విముక్తుడిని చేసింది.

(యు. పి. ఎస్.)



ఆంధ్రప్రదేశ్‌లో పరిసాలాలందు గ్రామ వలంటీర్లువీడర్లను వాడుచున్న దృశ్యం.

మేనర్ కల్యసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, జూన్ 20
(స్టాంటల్ ధరలు)
(స్టాంటల్ అంటే 100కిలోగాములు)

పాసాకులు విత్తనం	55-00 57-00
గుజ్జు	61-00 63-00
19 నెంబర్లు	52-00 56-00
దొడ్డు విత్తనం	49-00 51-00
జనంగి	51-00 52-00
నానకరాములు	57-00 61-00
బంగారుతీగెలు	
కొట్టాలియ్యం 24 నెంబర్లు	48-00 49-00
ఎన్, కె. కె. విత్తనం	
కొత్తసాంబర్లు	68-00 74-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమలియ్యం	
పచ్చన్నలు	36-00 38-00
చట్టిబొన్నలు	29-00 38-00
తెల్లబొన్నలు	42-00 47-00
నమ్ము	145-00 147-00
కందులుపెద్దవి	60-00 65-00
కందులుచిన్నవి	57-00 61-00
మనుములు	70-00 75-00
సెనగలు	45-00 46-50
పెసలు	42-00 46-00
ఉలవలు	30-50 31-00
తెల్లం	95-00 105-00
మిరపకాయలు	230-00 295-00
చింతపండు	45-00 70-00
పుల్లిగడ్డ	22-00 27-00
యెల్లిగడ్డ	80-00 85-00
తెల్లనువ్వులు	100-00 115-00
ఆముదాలు	55-00 56-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	47-00 48-00
జలాతిపప్పు పెద్దది	109-00 110-00



హైదరాబాద్-ఎ

శనివారం జూన్ 22

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, విజయవాడనుండి 8లే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 సంగీత శిక్షణ, 7-30 సంగీత రూపకముల నుండి పాటలు "వేణుకుంజము", 7-45 దేశభక్తి పాటలు, (హిందీ), 8-00 ఆం-వా, 8-15 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, విజయవాడనుండి 8లే), 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 ప్రసార సమాప్తి. 3-30 బాలానందము, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నవరస్, 7-00 తె-వా, 7-15 భారతీయ ప్రాచీన విద్యా కేంద్రం ఉజ్జెయిన్ ప్రసంగం (హిందీ, సూర్యనారాయణ వ్యాస్, 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-30 హైదరాబాద్ బి వలె, 7-45 అభిజ్ఞుల అభిప్రాయం, 8-00 వాల్మీకి రామాయణ్ కే యుద్ధవర్ణన్: ఖర్ దూషణ్ వధ ఉదాహరణాత్మక ప్రసంగం,(హిందీ), హరనాథ్ మిశ్రా, 8-15 ఆంగ్లములో, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామసంగీతం, 8-45 పరిచయపత్రం, 8-55 ప్రస్తుతాంశం, 9-00ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, వోలేటి వెంకటేశ్వర్లు (ఢిల్లీ నుండి 8లే), 11-00 ఆం-వా, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2 00 ఎస్.ఎల్.ఎన్. శాస్త్రీ వయొలిన్, 2-30 ప్రసారస మాప్తి.

3-30 హైదరాబాద్ ఎవలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగం,(విజయవాడనుండి 8లే), 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 రాగలక్షణ: నారాయణ్ సమర్పణ: వింజమూరి వరదరాజు అయ్యంగార్, 8-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో, 9-30 హైదరాబాదు ఎ వలె, 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 శ్రీవేంకటేశ్వర సుప్రభాతం, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-30 వాద్య బృందము, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 నేదునూరికృష్ణమూర్తి, 9-00 ప్రసార సమాప్తి.

మ 12-30 కార్మికుల కార్యక్రమము, హైదరాబాద్ నుండి 8లే), 1-00 వనితావాణి, 1-30 భారతదేశం - చైనా భూతం రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 దేశరక్షణ మన కర్తవ్య ప్రసంగం, 7-40 రామ సంగీతం. 7-45 అభిజ్ఞుల అభిప్రాయం, 8-00 ఫిల్మ్ సంగీతం, 8-15 ఉభయ కుశలోపరి-, 8-30 ఢిల్లీ నుండి 8లే, 8-40 లలిత సంగీతం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-30 అఖిల భారత సంగీత, కార్యక్రమం, వోలేటి వెంకటేశ్వర్లు (ఢిల్లీ నుండి 8లే,) 11-00 ఆం-వా, 11-05 ప్రసార సమాప్తి

ఇలాతిపప్పు సం॥1కి	71-00 83-00
బన్నిగోధుమలు	60-00 70-00
శర్బతిగోధుమలు	52-00 58-00
కందిపప్పు పెద్దది	83-00 88-00
కందిపప్పు చిన్నది	79-00 83-00
సెనగపప్పు	55-00 56-00
మినుపపప్పు	100-00 104-00
పెసరపప్పు	66-00 69-00
పల్కు-నూ 3 10కిలో	18-20 18-30
కల్నిపిండి	25-50 25-75
మినుములు	
పత్తిగింజలు	36-00 38-00

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ పరిస్థితి

1963 మే నెల సమీక్ష

హైదరాబాదు, జూన్ 20

1963మే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ పరిస్థితి మొత్తము మీద అభివృద్ధి కరంగావుంది. ఈ రాష్ట్రములో ఉద్యోగాలు లభింపజేయబడిన వారి సంఖ్య అంతకు క్రితం నెలలో కంటే కొద్దిగా పెరిగింది.

హైదరాబాదు, నిజామాబాదు ప్రాంతాలలో ఉద్యోగపరిస్థితి, పెరుగుదలను సూచించింది. కాగా వరంగల్ జిల్లాలో దీని పరిస్థితి యథావిధిగా సంతృప్తికరంగా వుంది.

విజయవాడ ప్రాంతంలో ఉద్యోగ పరిస్థితి కొంత అభివృద్ధిని సూచించింది. కర్నూలు ప్రాంతంలో మాత్రం దీని పరిస్థితి ఉజ్వలముగావుంది.

రిజిస్ట్రేషన్ల సంఖ్య

ఈమాసములో ఉద్యోగసాధక కేంద్రాలలో మొత్తం 17,839 మంది నమోదయ్యారు క్రిందటి నెలలో 23,083 మంది నమోదు కావడం జరిగింది. గత నెలలో ఉద్యోగ సాధక కేంద్రాలకు 3,593 ఖాళీలు నివేదించబడగా ఈ నెలలో 3,303 ఖాళీలు నివేదించబడినాయి.

ఉద్యోగ సాధక కేంద్రాలు గత నెలలో 19,629 మంది అభ్యర్థులను పంపించగా యీ నెలలో 16,986 మందిని పంపించడం జరిగింది. గత నెలలో 2,324 మందికి, ఈనెలలో 2,697 మందికి ఉద్యోగాలు కల్పించారు.

గతనెలలో 937 మంది యజమానులు, ఈనెలలో 995 మంది యజమానులు ఎక్కువ జీతము ఉపయోగించుకున్నారు. ఏప్రిల్ మాసాంతానికి ఈ ఎక్ఛేంజీలలో నమోదయి ఉద్యోగాలు పొందకుండావున్న వారి మొత్తము సంఖ్య 1,29,626 కాగా మే మాసాంతానికి ఈ సంఖ్య 1,29,715 కు పెరిగింది.

స్వర్ణకారులకు ఉద్యోగాలు

ఇంతవరకూ, ఉపాధికోల్పోయిన 139 మంది స్వర్ణకారులు ఈ నెలలో ఉద్యోగ సాధక కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకోగా వారిలో 9 మందికి ఉద్యోగాలు కల్పించబడ్డాయి.

నమోదయి ఉద్యోగాలు పొందకుండా వున్న వారి సంఖ్య మే మాసాంతానికి 2,724వుంది.

వృత్తిపనులలో మార్గదర్శకత్వం

క్రిందటి నెలలో 3100 మంది దరఖాస్తు దార్లకు, ఈనెలలో 4674 మంది దరఖాస్తుదార్ల [బృందాలు]కు వృత్తి పనుల విషయంలో సహాయపడడము జరిగింది. గత నెలలో 794 మంది అభ్యర్థులకు వ్యక్తిగతముగా సమాచారం అందజేయబడగా ఈ నెలలో 828 మంది అభ్యర్థులకు ఈ సమాచారం అందజేయ బడింది. వ్యక్తిగతముగా లభింపజేయబడే మార్గదర్శక సౌకర్యాన్ని ఈనెలలో 66 మంది దరఖాస్తుదార్లు వినియోగించుకున్నారు.

ఉద్యోగ నియామకాలపై వృత్తి పనుల సమాచార సేకరణ నిమిత్తము ఈమాసంలో వృత్తిపరుల మార్గదర్శక అధికార్లు 16 విద్యాలయాలను, సంస్థలను సందర్శించారు. వివిధ ఉద్యోగాలు, శిక్షణ సంస్థలలో ఈనెలలో 91 మంది దరఖాస్తుదార్లను అపాయింటీసులుగా చేర్పించడం జరిగింది. క్రితము నెలలో ఈ విధంగా చేర్పించబడిన వారి సంఖ్య 79.

రాష్ట్ర మంత్రి మండలి సమావేశం

హైదరాబాదు, జూన్ 20

జులై 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.

ప్రభుత్వ నగర మాధ్యమిక పాఠశాలలో ఇంగ్లీషు మీడియం

హైదరాబాద్, జూన్ 20

పత్తర్‌ఘట్టిలోని ప్రభుత్వ నగర మాధ్యమిక పాఠశాలలో ఆరవతరగతి ఇంగ్లీషు మీడియంలో ప్రారంభించబడింది.

సవరణ

నిన్నటి మా పత్రికలో విట్యాల వద్ద లారికి భయంకర అగ్ని ప్రమాదము సంభవించిన వార్త ప్రచురితమైనది హెడ్డింగులో 120 లీటర్లు భస్మమైనట్టు పడినది. అది అన్ను పొరపాటుఅని పాఠకులు గమనించ ప్రార్థన. ఈ ప్రమాదంలో 150 లీటర్లు భస్మమైనట్లుమా విలేఖరి తెలిపారు.

స్వామి రామానందతీర్థ 61 వ జన్మదినోత్సవం

అక్టోబర్ మొదటివారంలో

హైదరాబాదు, జూన్ 20

స్వామి రామానందతీర్థ 61వ జన్మదినోత్సవాన్ని ఈ సంవత్సరం అక్టోబర్ నెలమొదటి వారంలో జరుపుటకు శ్రీ డి జి చిన్నా అధ్యక్షతన వారి మిత్రులు సహచరులు సమావేశమైనారు.

ఈ ఉత్సవాల నిర్వహణకై హైదరాబాదు మాజీ ముఖ్యమంత్రి డా॥ వి. రామకృష్ణారావు అధ్యక్షతన ఈ దిగువ సభ్యులతో ఒక కమిటీ ఏర్పడినది:- డి జి చిన్నా, డా॥జి.యస్. మేల్‌కోటే, జగన్నాథరావు చారకి పి.వి. నరసింహారావు అఖిలభారత సమాచార న్యాయశాఖ మంత్రి) బాకిర్ అలీ మిర్జా, జనార్దన్ రావు దేశాయి, వి.బి.రాజు, టి.హయగ్రీవాచారి, కృష్ణాచార్య జోషి, దామోదర్ పాండ్రేకర్ (కార్యదర్శి) అభినందన సంఘ ప్రచురణకై పి వి నరసింహారావు (కన్వీనర్) వి.బి. రాజు, కృష్ణాచార్య జోషి సభ్యులుగా ఉపసంఘంకూడా ఏర్పరచబడింది.

జన్మదినోత్సవ సన్నాహక కమిటీ కార్యాలయం సుల్తాన్ బజారులోని పత్ర గేబిల్డింగ్‌లో ఏర్పాటు చేయబడింది.

చైనా-సోవియట్ ఒప్పందం

శాస్త్రీయ సాంకేతిక సహకారానికై

పారిస్, జూన్ 20

శాస్త్రీయ సాంకేతిక సహకారానికై జులై మొదటి తేదీ నుండి ఒక సంవత్సర కాలమునకు గాను చైనా మరియు సోవియట్ యూనియన్ ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈరెండు దేశాలు సైంటిస్టులు ఇంజనీర్లు సాంకేతిక నిపుణుల పరస్పరాయించుకొనవలెనని నిర్ణయించుకోబడినది. సోవియట్ ప్రతినిధివర్గానికి ఎఫ్. వై. తోలోస్టోవ్ చైనా ప్రతినిధివర్గానికి పుహెంగ్ నాయకత్వం వహించారు.

జంటనగరాలలోని జూదగృహాలపై దాడి

హైదరాబాద్, జూన్ 20

పోలీస్ డిప్యూటీ కమిషనరు టి. పున్నయ్య నాయకత్వంలో హైదరాబాదు నగర పోలీస్ అఫ్‌జల్‌గంజ్, గుల్జారుహౌస్, పురానాపుల్ పాతబస్తీ బజారు [సికింద్రాబాదు] లోని జూదగృహాలపై దాడిచేసింది.

పోలీసు ఈ సందర్భంగా 24మందిని అరెస్టు చేసింది. వీరిపద్దా జూదం ఆడటానికి ఉపయోగించే సామగ్రి లు రు. 400 నగదు లభ్యమైనది.

జైపూర్‌లో ఎ.ఐ.సి.సి. సమావేశం

జైపూర్, జూన్ 20

అక్టోబర్ నెలలో ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని జైపూర్‌లో జరుపుటకు రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించినది.

నిన్న రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం రెండు గంటలసేపు సమావేశమై వివిధ సంస్థాగత విషయాలను చర్చించినది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా, ఆర్థిక మంత్రి బి. కె. నెహ్రూ కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి గాజీ బరూద్దీన్ హాజరయినారు.

రాజపూత్ రెజిమెంటల్ సెంటర్

భతేగర్, జూన్ 20

గతసాయంత్రం శిక్షణమైదానంలో జరిగిన పేలుడు వల్ల రాజపూత్ రెజిమెంటల్ సెంటర్ యొక్క జూనియర్ కమిషన్‌డ్ అధికారి మరో ముగ్గురు గాయపడినారు.

ఇజ్రాయిల్ మంత్రివర్గ నిర్మాణం

యెరుషలేమ్, జూన్ 20

ఇజ్రాయిల్ ప్రధాని లెవీ ఎష్కోల్ గురువారం నాడు తమ ఇష్టమైన అభ్యర్థులను అన్ని పార్టీల పక్షాల నాయకులతో సంప్రతించిన తరువాత ఇజ్రాయిల్ అధ్యక్షుడు జల్మాన్ షాజార్ ప్రస్తుత ఆర్థిక మంత్రి లెవీఎష్కోల్‌ను క్రొత్త ప్రభుత్వాన్ని యేర్పాటు చేయవలసినదిగా కోరారు.

ఇరాక్‌లో కుర్దులతెగవారితైగాలింపు

కిరుక్, జూన్ 20.

గడచిన 24 గంటలలోగా ఇరాక్ సైన్యాలు 26 గురు కుర్దు తెగవారిని చంపివేశాయని మరో 119 కుర్దులు లొంగిపోయారని నేడుబగ్దాద్ రేడియో ప్రకటించింది.

టార్టార్ ప్రాంతంలో ఇరాక్ సైన్యాలు పురోగమిస్తున్నాయి.

వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయటం యేమనగా, అటవీశాఖ ద్వారా వరంగల్ డివిజన్ రిజర్వు అడవులనుండి తెచ్చిన మేలురకం టేకు మరియు ఇతర జాతి కలప 20000 ఘ. తేదీ: 5 జూలై, 1963 రోజు ఉదయం 10 గంటలకు ప్రభుత్వ టింబర్ డిపో వరంగల్‌లో బహిరంగవేలము చేయబడును. (వర్షమువచ్చినను.) మరియు ఒక వేళ అవసరమైన ఇతర దినములలో గూడ వేలం చేయబడును, ఇతర వివరములు వరంగల్ అటవీశాఖాధికారి కార్యాలయములో నుండి తెలుసుకొనగలరు.

ఇట్లు
కె. సుబ్బన్న
అటవీశాఖాధికారి,
వరంగల్.

వింతలు, విశేషాలు

క్రమబద్ధమైనదీమానవదేహం

ఒక వరస, నావి, రీతి, క్రమం లేని దేదీ యీ జగత్తులో లేదు. సంగీత సాహిత్యాలు నృత్య నాట్యాలు మాత్రమే కాక, భౌతిక ప్రపంచంలో ప్రతిచిన్న విషయంకూడా క్రమబద్ధమునవే. మనదేహంలోని ప్రతిస్పందనం మొదలు కాలమాన పరిస్థితుల వరకూ అన్నీకూడా ఒక పద్ధతి ప్రకారం జరిగేవే. అణువు మొదలు బ్రహ్మాండ వరకూ అన్నీఒక నిర్ణీతపద్ధతిలో సాగిపోతున్నవన్న సంగతి అందరికి తెల్సినదే. అణునిర్మాణం, గ్రహసంచలనం, ఋతువులు గ్రహణాలు, తిథులు, వారాలు, పుట్టుక, పెరగడం మరణం, ఒకటేమిటి దినదినప్రవర్ధమానముగా పెరిగిపోతున్న యీ అఖండ ప్రపంచములో ప్రతిచిన్న విషయము కూడా ప్రకృతి రీత్యా నిర్ణీత పద్ధతి ననుసరించి జరిగేదే.

చిత్రాతిచిత్రమైన యీమానవదేహములో యెన్నెన్నో రకరకాల స్పందనాలు సంచలనాలు, అణుక్షణం జరుగుతూనే ఉంటాయి. నిర్ణీతంగా క్రమబద్ధంగా అణుక్షణం జరిగే యీ స్పందనాలలో కొన్ని సెకండుకి వెయ్యి రెప్పున జరుగుతాయి. ఈస్పందనాలు పరిభ్రమణాలు ఒక క్రమసూత్రముపై జరుగుతాయన్న మూలసిద్ధాంతము మీదనే జీవశాస్త్రాభివృద్ధి జరిగింది. మానవదేహంలో జరిగే పరిణామాలు స్పందనాలు ఏవి యెంతెంత కాలంలో జరుగుతాయన్న విషయం పరిశోధించి స్పందనగతి, రీతులలట్టి, దేహములో వాటికగల ప్రయోజనాలని పరిశీలించడానికి జర్మనీలోని మూర్‌బర్గు విశ్వవిద్యాలయపు అధ్యాపకుడు డాక్టర్ పాల్ డి ఫ్రాంట్ ప్రయత్నిస్తున్నాడు.

మనదేహంలో నరాలకి సంబంధించిన న్యూరోన్‌లలో స్పందనాలు సెకండుకి వెయ్యిసార్లు మొదలు పదిసార్లవరకూ జరుగుతాయి. అదే పద్ధతిలో మన మెదడు పనికితోడ్పడే బయోఎలక్ట్రిక్ స్పందనాలని "ఎలక్ట్రో ఎన్ సెఫిలోగామ్"తో రికార్డుచేస్తే అవి మనకి ఒక తరంగ పంక్తిలా కనపడతాయి. అలాగే మన దేహంలో ప్లేష్మాన్ని తొలగించే కణాలు కూడా అతి శీఘ్రగతిలో పని చేస్తాయి.

దేహంలో మరికొన్ని భాగాలలో స్పందనాలిత త్వరితగతిలో జరగవు. ఉదాహరణకి. నాడి, ఉచ్ఛ్వాసనిచ్ఛ్వాసాలు గుండె కొట్టుకోవడం, కండరాలలో స్పందనాలు నెమ్మదిగాజరుగుతాయి అలాగే మలకోశములోజరిగే స్పందనం ముప్పయి సెకండ్లకొకసారి జరుగుతుంది. రక్తప్రసారము అయిదు సెకండ్లు మొదలు నిమిషందాకా వడుతుంది. ఈ స్పందనాలు వాటంతట అవే నిర్ణీత పద్ధతిలో సాగిపోతాయి. రక్తంతయారవడం, మూత్రాశయపు పనులు మొదలయినవి కొద్ది గంటలకొకసారి జరుగుతాయి. అలాగే మానవదేహంలో పక్షానికొకసారి, నెలకొకసారి, సంవత్సరానికొకసారి జరిగే పరిణామాలుకూడా ఉన్నాయి. దేహానికి కావల్సిన నీరు, ఆహారసేకరణ పద్ధతులు కూడా దీర్ఘకాలపు చర్యలు.

మానవ దేహం మామూలుగా పని చేసి, ఆరోగ్యంగా ఉండడానికి ప్రకృతి రీత్యా క్రమబద్ధమయిన యీ స్పందనాలు కారణమని డాక్టర్ పాల్ డి ఫ్రాంట్ నిశ్చాంతం. గతిలో కొరిమార్పున్నా; మానవ తర్యలన్నింటికీ యింతమించు యీసూత్రంవర్తిస్తుంది. మనము తొందరగా నడవాలన్నప్పుడు కూడా ఒక ధోరణిలోనే మనం నడుస్తాం. మనగుండె పని చేయడము ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు, ఒక పద్ధతికి అనుగుణ్యంగా ఉంటే తప్ప మనకిఆరోగ్యంగా ఉన్నట్టు తోచదు. అందుచేత మానవదేహం ఆరోగ్యంగాఉండాలంటే క్రమబద్ధమయిన పద్ధతులు అనుసరించక తప్పదు.

(గ్లోబల్.)

"నేటి కొరియా" ప్రతులపై నిషేధం

న్యూఢిల్లీ, జూన్ 20

"కొరియా టుడే" అన్న శీర్షికతో హ్యాంగ్‌యాంగునుంచి ప్రచురితమైన నెం. 2 (81) సంచికను, అందులో ఇండియా-చైనా పరిహద్దును గురించి అభ్యంతరకరమైన వ్యాసము ఉన్నకారణముగా భారత ప్రభుత్వము చర్య పరుచుకున్నారు. "భారతదేశపు రోడ్డు మార్గాలతాజావటం ప్రతులను కూడా భారత ప్రభుత్వము స్వాధీనము చేసుకున్నారు. ఆపటాన్ని న్యూఢిల్లీలోని జాంగుపురా మార్కెటులోగల నిర్దిష్ట పత్రికేషన్సు ప్రచురించింది. అందులో భారత దేశపు అంతర్జాతీయ సరిహద్దు తప్పుగా చూపబడింది. పైవాటి తాలూకు ప్రతుల అమ్మకాన్ని నిషేధిస్తూ అందులో భాగాలను కూడా ప్రచురించరాదని వాటి తాలూకు ప్రతుల పంపిణీనికూడా నిషేధిస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. పైవాటి తాలూకు ప్రతులు కలవారు వాటిని స్థానిక పోలీసులకు అప్పగించాలనికూడా ఆదేశాలలో తెలియచేయబడింది.

ఖిలాయ్ ఉక్కు కర్మాగారం

రాయ్‌పూర్, జూన్ 20

ఖిలాయి ఉక్కు కర్మాగారంలోని మూడవ కొలిమి నిన్న 1522 టన్నుల దుక్కు ఇనుమును ఉత్పత్తి చేసి రోజువారీ రికార్డును అధిగమించింది. గత సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ఏర్పరచబడిన రోజువారీ ఉత్పత్తి రికార్డు 1492 టన్నులు.

ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్
స్టేషన్ రోడ్., అహమ్మద్‌నగర్

నేటి రాత్రి నేటి రాత్రి
అపారముగా చేర్చబడిన వాటితో క్రొత్త ప్రింటు
కె. ఆసిఫ్ ఉత్తమ సాంఘిక చిత్రం
మొగలే-ఆజం
తా: దిలీప్‌కుమార్, మధుబాల, పృథ్వీరాజ్.
అంజలి- (డిలక్స్ థియేటర్) సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-15, 9-30.
స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.

12 వ సంయుక్త వారం
బి. ఆర్. ఫిల్మ్స్:

గుమ్‌రాహ్
నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. చోప్రా. సంగీత: రవి.
నటీనటులు: అక్తరుల్ ఇమాన్.
తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, సునిల్ దత్.
దిల్‌షాద్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.
మరియు గుల్జార్ — వరంగల్.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

రాజేశ్వర్- (సికింద్రాబాద్) లో ఆఖరురోజు
అనుపమా వారి
రెండురాజోడు (తెలుగు)
★ జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, మణిమాల.
12 వ సంయుక్త వారం
రీగల్-ఖైరతాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
నేటి నుండి: వెంకటలక్ష్మి- కమ్మరిపేట్
రేపటి నుండి: రహత్ మహల్- ముషీరాబాద్
జి. ఆర్. టాకీస్- హన్మకొండ
6వ వారం శ్రీరామా-వరంగల్
—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

శ్రీమతి భానుమతి మహత్తరంగా నటిస్తూ
నలుగురూమెచ్చి హాయిగా పాడుకునే గాంధర్వగానంచేసిన
నాలుగు పాటలు:
1. నన్నదాచి లేవలోయ్; 2. తరబంధువ తరుణామయ
3. విన్నపాలు వినవలె వింతవింతలు;
4. ప్రేమా పిచ్చీ ఒకటే---
మరువలేని మాధుర్య స్వరాలు కూర్చిన పెండ్యాల సంగీత దర్శకత్వం మరోసారి అగ్రశ్రేణి దర్శక స్థానం అందుకున్న రామినీడు ప్రతిభలన్నీ కలిసివచ్చిన అపూర్వ సాంఘిక చిత్రం....
అనురూపా వారి:
అనురాగం

తా: గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, చలం, జానకి, జి. వరలక్ష్మి, గిరిజ, వసంతి, ఛాయాదేవి, హరనాథ్, కె. వి. ఎస్. శర్మ, వై. వి. రాజు.
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్న
4 వ సంయుక్తవారం
సాగర్ & ప్యారడైజ్
(హైదరాబాద్) (ఎయిర్ కండిషన్డు) (సికింద్రాబాద్)
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-00 గం.
లక్ష్మీ-వరంగల్లు రోజ్-కరీంనగర్
(S. K. P) —వాణీ రిలీజ్.

6 వ సంయుక్త వారం!
కడుపుబ్బనవ్వించు కమ్మని హాస్యరస చిత్రం —హిందుస్తాన్ టైమ్స్
అద్భుత సన్నివేశములు శాస్త్రీయమైన సంగీతం —టైమ్స్ ఆఫ్ ఇండియా
తన్మయత్వంజేయు కొన్ని పాటలు గలవు —ఇండియన్ ఎక్స్‌ప్రెస్
వాసు ఫిల్మ్స్ (మద్రాసు) ఛరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి.
దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.
రాయల్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం.
మరియు ముకరం జాల్నా చిత్రలేఖ బీదర్ రమేష్ నిజామాబాద్
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

రేపు ఉదయం 11-0 గం.

మహత్తరమైన విడుదల

మానవనైజమును మహోన్నతంగా చిత్రించబడిన ఆకర్షణీయ కుటుంబ గాథా చిత్రం

చిత్రకళా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు (తెలుగు)



తా॥ కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.

దర్శకత్వం: తాపీ చాణక్య.

దీపక్ రాజేశ్వర్

హైద్రాబాదు సికింద్రాబాదు

రెండు థియేటర్లలో శని, ఆదివారములు 4 ఆటలు: ఉ॥ 11-0, 2-30, 6-0, 9-30 గం.

మరియు రామా-వరంగల్

—చిత్రలోక్ విడుదల.

18 వ వారం!

మొగల్ సామ్రాజ్యపు అమరగాథ పాలరాతి నిర్మాణద్వారా చిరస్థాయిగా చిత్రించినది.

అదే ఇప్పుడు వెండితెరపై చూపబడుచున్నది.

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్ (ఈస్టుమన్ కలర్)

తా॥ బీనారాయ్, ప్రదీప్ కుమార్, రెహమాన్, బీన, జబీన్, హెలెన్, మినోముంతాజ్.

దర్శకత్వం: ఎమ్. సాదిక్. సంగీతం: రోషన్. లిరిక్స్: సాహిర్.

ప్రభాత్-హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30. —విజయ రిలీజ్.



మరియు

సుందర్-ఖమ్మం రాజరాజేశ్వరి-వరంగల్

మోహన్—నిజామాబాద్

—శ్రమియా రిలీజ్.

కృష్ణా జిల్లాలో సాంద్ర వ్యవసాయ సాకర్యాలు

భారీయెత్తున ఎరువులు

చౌకగా మేలు రకం విత్తనాలు

తెగుళ్లనివారణపరికరాలసరఫరా

[మా. వి.] బందరు, జూన్ 20

కృష్ణాజిల్లా లో ప్యాకేజిపథకము అమలుజరిగే విషయంలో ప్రాథమిక చర్యలు వివిధ శాఖలలో పద్ధతిగా సాగుతూన్నవో పరిశీలిస్తూ వ్యవసాయశాఖాధికారులు శ్రీ షేక్ హుసేన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ కె.అప్పలనరసయ్య తిదనపు జిల్లా అధికారి శ్రీ ఎస్ బి రాజు. ఎ|గానమిస్టు-పశ్చిమగోదావరిజిల్లాలో ప్యాకేజి పథక అమలుజరిపిన ప్రధానోద్యోగి మొన్న బందరు వచ్చారు. ఈ జిల్లాలో ప్యాకేజిపథకం కొద్ది రోజుల క్రితం అమలు లోనికి వచ్చినా, వ్యవసాయ తరుణం త్వరితంగా ప్రవేశించినా, కృష్ణా జిల్లా రైతులు విజ్ఞానవంతులవటం మూలముగా ప్రతికుటుంబానికి ప్లానులు నిర్ణీత ఫారాలలో నూటికి 60 వంతులు పూర్తి అయినాయని, మిగతా భాగం స్వల్ప కాలములో ముగియగలవని పత్రికా ప్రతినిధులతో శ్రీ సుబ్బరాజు అన్నారు. జరిగినకార్యకలాపాలకు ఆయన సంతృప్తిని ప్రకటించారు.

ఈ ఫారాలద్వారా ప్రతివ్యవసాయ కుటుంబానికి దామాషాను కావలసిన అభివృద్ధికరమైన విత్తనాలు, అధికోత్పత్తి సాధనకు కావలసిన ఎరువులు, తెగుళ్లు నివారణ చర్యలు, వ్యవసాయానికి అభివృద్ధికరమైన పనిముట్లు వగైరా పూర్తి అంచనాలు తయారై సిద్ధంగా ఉంచబడుతవి. ఈ క్రింది వివరాలు శ్రీ షేక్ హుస్సేన్ యిచ్చారు. మేలురకం విత్తనాలు మణుగుకు రు. 2లు రాయితీగా అందివ్వబడుతవి. తెగుళ్ల నివారణ మందుల ఖరీదులో 50 శాతం వ్యవసాయ పనిముట్లకు 25 శాతం సబ్సిడీ యివ్వబడుతవి.

భారీయెత్తున ఎరువుల వాడకానికి అనువుగా ఈ జిల్లాలో సమితులకు రు. 5లక్షల 50వేలు నాన్ సమితులకు రు. 20 వేలు మంజూరు అయినది. తక్కావీ ఋణాలకు 2 లక్షలు రూపాయలు గాంటుచేశారు. ఈ ఋణాలు కోఆపరేటివ్ శాఖ వారిచ్చే ఋణాలకు అదనముగా వుంటవి. లోగడ సమితులు పొందే సౌకర్యాలను అధిగమించి పవర్ స్ప్రేయర్లు, చేతి వాడకము స్ప్రేయర్లు కొని రైతులు వాడకానికి అందుబాటులో వుంచేందుకు ప్రతి సమితికి రు. 4వేలు మంజూరయింది.

రాష్ట్ర నాయకత్వంలో నూతన దృక్పథం

ఏర్పడాలి

శ్రీ జి. కోటయ్య విజ్ఞప్తి

ఏలూరు, జూన్ 20

దేశం ఎదుర్కొంటున్న అవాంతర పరిస్థితి రాష్ట్ర పరిపాలకుల్లోను, రాష్ట్ర కాంగ్రెసు నాయకులమీద ఎట్టి ప్రభావాన్ని కలుగజేయలేదనిపిస్తున్నదని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య యీ విధంగా తెలియజేస్తున్నారు.

"ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలను శ్రద్ధగా పరిశీలిస్తూండే మన దేశానికి నైపీయులవల్ల వచ్చిన ఛాలెంజీని ఎదుర్కొడానికి ఆంధ్ర ప్రజానీకాన్ని సమీకరించి ఆయత్తం చేయవలసిన బాధ్యతను రాష్ట్ర నాయకత్వం కోల్పోతున్నదని పూహించవలసి వస్తోంది.

ఒకవైపు రాష్ట్ర మంత్రి మండలి విస్తరణకై ఒత్తిడి ఇంకొకవైపు రాష్ట్ర కాంగ్రెసు సారథ్యాన్ని చేపట్టుటకై ముసాల కీచులాట. చేజిక్కిన పదవులను విడిచిపెట్టుటకు యిష్టము లేక అంటిపట్టుకొని వుండుటకు ఆరాటం. పదవులకై కొంతమంది ప్రాకులాట. ఈ రీతిగా దేశంలో ఏర్పడివున్న అవాంతర పరిస్థితిని మనం పొరపాటు పద్ధతులతో వాడుకుంటున్నామనుట అతిశయోక్తి కాదు.

అధికార పదవులకై రాష్ట్ర నాయకత్వములో ఏర్పడిన కీచులాటల కారణంగా ప్రజానీకంలో నిరుత్సాహం, నిస్పృహ ఏర్పడి జాతీయ వ్యతిరేక శక్తులు రాష్ట్రంలో బలపడుచున్న వనుట అతిశయోక్తి కాదు.

రాష్ట్ర నాయకులు మంత్రివర్యులు తమ సంచార కార్యక్రమాల్లో ప్రజలంతా ఐక్యంగా మెలగండని పేదికలపై గంభీరోపన్యాసాలుచేసి తమ విషయం వచ్చేప్పటికి ముఠాలు కట్టుకొని ప్రవర్తించుట చాలా హాస్యాస్పదం. రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన యీ ముఠా రాజకీయాలు జిల్లాలు, తాలూకాలు దాటి గ్రామాల్లో ప్రవేశించి ప్రశాంతమైన గ్రామ జీవితాన్ని కలుషితం చేస్తున్నాయి.

భారతదేశం స్వాతంత్ర్యంకొరకు ఎందరెందరో దేశభక్తులను ఆహుతి జేసి, వీరరక్తాన్ని కాల్వలు గట్టించి, ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న కాంగ్రెసు సంస్థ యీనాడు తన గౌరవాన్ని నిలుపుకొనుటకు యత్నయాతన పడవలసి వస్తోంది.

మంత్రివర్యులు, రాష్ట్ర కాంగ్రెసు పెద్దలు విశాల దృక్పథాన్ని అలవరచుకొని, ముఠా తత్త్వములకు స్వస్తి చెప్పి ప్రకృతి మాత మన రాష్ట్రమున కొసంగిన సహజ సంపదలను సద్వినియోగము జేసుకొని రాష్ట్ర పురోభివృద్ధికై ఐక్యముగా కృషిచేయగలందులకు విన్నవించుచున్నాను".

రాజవేలి గ్రామ పంచాయత్ కమిటి

(మా గద్వాల విలేఖరి)

గద్వాల, జూన్ 20

ఆలంపూరుతాలూకా మానవపాడు బ్లాకులో యుండు రాజవేలి గ్రామ పంచాయతీ కమిటీ 1961-62 సంవత్సరమునకు మానవపాడు బ్లాకులో ఉత్తమపంచాయతీకమిటీగా యెన్నుకొనబడినది.

ఈ రాజవేలి పంచాయతీ కమిటి సర్పంచ్‌గారయిన శ్రీయుత జుజారు నాగేంద్రప్పగారికి బహుమతిగా వేయి రూపాయల చెక్ కూడా ఇటీవల అందజేయబడినది.

ఈ పంచాయతీ కమిటీ వారు యిక్కడి పబ్లిక్ లైబ్రరీవారూ రాజవేలిలో సాంస్కృతిక కార్యక్రమాలూ కవిపండిత సన్మాన కార్యక్రమాలు కూడా ఇకముందు జరుపనిశ్చయించినట్లు తెలియుచున్నది.

ఇక్కడి పోస్టుమాస్టరు శ్రీ కృష్ణమూర్తిగారు రాజవేలిలో ప్రజలలో అణగారిపోయియుండిన సాహితీ సాంస్కృతిక అభిమానముల మళ్ళీ రేకెత్తించుటకు గట్టిగా కృషిచేస్తున్నారు.

భువనపల్లిలో అగ్ని ప్రమాదం

79 కుటుంబాలకు నిరాశ్రయత

తాడేపల్లిగూడెం, జూన్ 20

ఇక్కడికి పధ్నాలుగుమైళ్ళ దూరంలోగల గణపవరం సమీపములోగల భువనపల్లి లో గత సోమవారం అగ్ని ప్రమాద జరిగి 24ఇండ్లు ధ్వంసమైనవి. ఇందువల్ల 79 కుటుంబాలు నిరాశ్రయమైనవి. రు.15వేల కరెన్సీనోట్లు 300 బస్తాల వడ్లు ధ్వంసమైనవి. మొత్తం నష్టం ఈ ప్రమాదంవల్ల లక్ష రూపాయల మేరకు జరిగినటుల అంచనా. ప్రాణనష్టం సంభవించలేదు.

నల్లగొండలో పిడుగుపాటుకు పశునష్టం

(గోలకొండపత్రిక విలేఖరి)

నల్లగొండ, జూన్ 20

శివనేనిగూడెం గ్రామపరిసరాలలో పిడుగుపడటంవల్ల అక్కడ మేయుచున్న నాలుగు మేకలు మరణించినట్లు తెలియుచున్నది.

మద్రాస్‌లో హౌస్ సర్జన్ల సమ్మె

మద్రాస్, జూన్ 20

మద్రాసు జనరల్ ఆసుపత్రి, మరికొన్ని ఇతర ఆసుపత్రులకు సంబంధించిన 120 మంది హౌస్‌సర్జనులు నేటి ఉదయం నుండి సమ్మెచేస్తున్నారు.

గత ఆదివారంనాడు ఒక స్టాఫ్ నర్సు ఒక హౌస్‌సర్జన్ పట్ల మెరటుగా ప్రవర్తించిన ఒక సంఘటనపై విచారణ జరుపాల్సిందిగా కోరుతూ హౌస్‌సర్జన్ల సంఘం జనరల్ ఆసుపత్రి డీన్‌కు దరఖాస్తు పంపింది. డీన్ తీసుకోకపోయినందున హౌస్ సర్జనులు నేటి ఉదయం నుండి సమ్మె ప్రారంభించారు.

నేడు సా॥ 3-15 కు

గొప్ప విడుదల

వాల్టా ప్రొడక్షన్స్:

పరువు-ప్రతిష్ఠ

(తెలుగు సాంఘిక చిత్రం)

తా॥ అంజలిదేవి, ఎన్.టి.రామారావు, కన్నాంబ, గుమ్మడి, గిరిజ, రేలంగి, సూర్యకాంతం.

జగత్-సైదాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

గొప్ప వేలం అమ్మకం

I హైద్రాబాద్ మోజంజాహి మార్కెట్ వద్ద జాక్ ఆర్చ్ నిర్మాణపు 2 మళ్లీలు మాచే 29-6-63 శనివారం ఉ॥ 10-0 గం. వేలంలో అమ్మబడును.

II జాంబాగ్‌లో 170 చ. గజముల ప్లాట్ 29-6-63 అదేరోజు ఉ॥ 11-30 గం. వేలం.

యూనివర్సిటీ క్యాంపస్‌కు అనుకొని విద్యానగర్ ప్రాంతంలో ప్రతిది: 500 నుండి 1000 చ. గ. శ్రేణిలోగల ప్లాట్లు చ. గజం రు. 15/- చొప్పున లేక సమీప ధరకు అమ్మకమునకు లభించును.

పూర్తి వివరములకై సంప్రదించండి:

షా అండ్ కంపెనీ

C/o సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్, హిమాయత్‌నగర్ పోస్టాఫీసు ఎదుట.

హైద్రాబాద్ (శుక్రవారం తప్ప మిగతా రోజులలో సా॥ 5 నుండి 8-0 గ. మధ్య)

ఫోన్: నెం. 35843.

28-6-63 శుక్రవారం గొప్ప విడుదల

అత్యద్భుతమన్ని వేళములు, శ్రావ్యమైన పాటలతో ప్రేక్షకుల నానందపరచు చిత్రం.

రేఖా చిత్రా వారి:

కోబ్రా గర్ల్ (ఈస్టుమన్ కలర్)

తా: రాగిణి, మహిపాల్, తివారి, ఉల్లాస్, మారుతి, సుందర్, పోనీమోతి.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.

సంగీతం: త్రిపాఠి.

జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్

మినర్వా సికింద్రాబాద్

మోహన్—బారంగాబాద్.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.



నేడే మధ్యాహ్నం 12-30 కు ప్రారంభం

సాటిలేని మేటి హాస్య నేరంగల యీ చిత్రంలో జానీవాకర్ మిమ్ముల కడుపుబ్బ నవ్వింపగలడు

హెలెన్ ఆకర్షణీయ నృత్యములు:

ఎన్. దత్తా శ్రావ్యమైన సంగీతం కని విని ఆనందించండి

సి. ఎల్. కపూర్స్:

"సచ్చే మోతి"

దర్శకత్వం: ఓమీబేడి. సంగీతం: ఎన్. దత్త. లిరిక్స్: సాహిర్

తా: జనీత్, సులోచన, సురేష్‌పురి, సులోచన, జీవన్, మన్‌మోహన్‌కృష్ణ, పమ్మి, గోపీకృష్ణ, నాజ్, హెలెన్, టున్‌టున్, జానీవాకర్.

లిబర్టీ బషీర్‌బాగ్, హైద్రాబాద్ ప్రకాశ్ మంగళ్‌హాట్, హైద్రాబాద్

రెండు థియేటర్లలో శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

మినర్వా - సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

నేడే ఉదయం 11-0 గం. బ్రహ్మాండమైన విడుదల

ఎన్.టి.రామారావు కాంతారావు కృష్ణకుమారి రాజసులోచన రేలంగి మిక్కిలినేని పెరుమాళ్లు తన్నీరుబ్ గిరిజ ఋష్యేంద్రమణి

దర్శకత్వం కె. బి. నాగభూషణం

రచన సముద్రాల జూ. సంగీతం ఘంటసాల

శ్రీ రాజరాజేశ్వరి ఫిల్మ్ రంపెని వారి

అప్పుమిత్రులు



ఈస్టిండియా రిలీజ్

కమల్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాదు & మార్కండేయ వరంగల్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30 గం.

Edited Printed and published by N. Nathan Reddy M.A., for the Golkonda publication Ltd. at Golkonda Printing prees Hyderabad- (A.P)